TGTEL/25/A3603

# కింగ్

డైలీ న్యూస్ పేపర్

King Daily News Paper

PUBLISHED FROM HYDERABAD AND VIJAYAWADA

హైదరాబాద్ సంపుటి: 01 సంచిక : 226 గురువారం, జులై 02, 2026 పేజీలు :8 వెల.1/-

ఆరోగ్యవంతమైన మెడ్చల్ కోసం నమ్మకమైన వైద్య నిపుణులు
అత్యుత్తమమైన సేవలు,
ప్రతి అడుగులో మరింత శ్రద్ధ.
జైత్ర మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్
మా ప్రత్యేకతలు
• అత్యవసర & క్రిటికల్ కేర్
• ప్రమాద సేవలు
• ప్రసూతి & గైనకాలజీ
• ఆర్థోపెడిక్స్
• జాయింట్ రీప్లేస్‌మెంట్స్
• జనరల్ మెడిసిన్
• జనరల్ సర్జరీ
• మ్యాక్సిలో ఫేషియల్ సర్జరీ
• పిల్లల వైద్యం & శిశు సంరక్షణ
• న్యూరాలజీ • న్యూరోసర్జరీ
• ప్లాస్టిక్ సర్జరీ • పల్మనాలజీ
• యూరాలజీ • డెర్మటాలజీ
• సైకియాట్రీ • ఫిజియోథెరపీ


నమ్మకమైన వైద్యం | నైతిక వైద్య సేవలు | చికిత్సే ముందుగా | నిపుణుల క్లినికల్ సంరక్షణ
అన్ని ఇన్సూరెన్స్ క్యాష్‌లెస్ సౌకర్యం | 24/7 అత్యవసర సేవలు | అత్యాధునిక అంబులెన్స్
+91 85230 89599 +91 86889 09384
www.jaitrahospitals.com • ITI పక్కన, NH 44, చంద్ర నగర్, మెడ్చల్, తెలంగాణ - 501401.

# మూడు కొత్త ఎయిర్‌పోర్టులు..

## ఏరోస్పేస్, డిఫెన్స్ గ్లోబెల్ హబ్ గా తెలంగాణ!




హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర ప్రజలకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి శుభవార్త చెప్పారు. రాష్ట్రంలో ఏవియేషన్ రంగాన్ని మరింత విస్తరించే దిశగా ప్రభుత్వం కొత్త కార్యాచరణ చేపట్టిందని ప్రకటించారు. తెలంగాణను ఏరోస్పేస్ మరియు డిఫెన్స్ రంగాల్లో గ్లోబల్ హబ్‌గా మార్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఏరోమార్ట్ 2026 సదస్సులో మంత్రి కీలకవ్యాఖ్యలు రాష్ట్రంలో మూడు కొత్త విమానాశ్రయాలను అభివృద్ధి చేయనున్నట్లు నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. హైదరాబాద్‌లో జరిగిన ఏరోమార్ట్ 2026 సదస్సులో మాట్లాడిన మంత్రి ఈ కీలకవ్యాఖ్యలు చేశారు. వచ్చే నెలలో వరంగల్ ఎయిర్‌ఫీల్డ్ నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నట్లు మంత్రి తెలిపారు. ఉత్తర తెలంగాణలో రవాణా సౌకర్యాలను మెరుగుపరచే లక్ష్యంతో ఆదిలాబాద్‌లో పౌర మరియు సైనిక అవసరాల కోసం సంయుక్త విమానాశ్రయం ఏర్పాటు చేయనున్నామన్నారు. ఏరోస్పేస్ మరియు డిఫెన్స్ రంగాల్లో గ్లోబల్ హబ్‌గా తెలంగాణా అలాగే భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మరో కొత్త ఎయిర్‌ఫీల్డ్ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం నుంచి అనుమతులు త్వరలో లభించనున్నాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణను ఏరోస్పేస్ మరియు డిఫెన్స్ రంగాల్లో గ్లోబల్ హబ్‌గా మార్చేందుకు ప్రభుత్వం చేపడుతున్న చర్యలను మంత్రి వివరించారు. ప్రస్తుతం రాష్ట్రంలో 1,500కి పైగా ఎంఎస్ఎంఈలు ఏరోస్పేస్, రక్షణ రంగాలకు సంబంధించిన విడిభాగాలు తయారు చేస్తున్నాయని చెప్పారు. యూఎస్, యూకే వంటి దేశాల సంస్థలు తెలంగాణాలో పెట్టుబడులు అమెరికా, యూకే, ఫ్రాన్స్, ఇజ్రాయెల్, జపాన్ వంటి దేశాల సంస్థలు తెలంగాణలో పెట్టుబడులు పెడుతున్నాయని తెలిపారు. హైదరాబాద్‌లో టాటా సికోర్స్కీ, బోయింగ్, లాక్‌హీడ్ మార్టిన్ వంటి దిగ్గజ సంస్థలు అత్యాధునిక హెలికాప్టర్లు, ఫైటర్ జెట్ల విడిభాగాలు తయారు చేస్తున్నాయని మంత్రి హర్షం వ్యక్తం చేశారు. సఫ్రాన్, జీఈ ఏరోస్పేస్ వంటి కంపెనీలు ఇంజన్ భాగాలు, మెయింటెనెన్స్ సేవలు అందిస్తున్నాయని వివరించారు. ంశ్రీబనీ ఖీవజీట గ్రేటర్ హైదరాబాద్ లోని నిరుపేదలకు తీపికబురు.. 7 చోట్ల మీకు ఇందిరమ్మ ఇళ్ళు! కొత్త విమానాశ్రయాలు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు ఊతం జీఎంఆర్ ఏరోస్పేస్ పార్క్‌లో ఇటీవల జరిగిన శంకుస్థాపనలు రాష్ట్రం ఏరోస్పేస్ రంగంలో సాధిస్తున్న పురోగతికి నిదర్శనమన్నారు. ఈ కొత్త విమానాశ్రయాలు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను మరింత బలపరుస్తాయని, ఉపాధి అవకాశాలను పెంచుతాయని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విశ్వాసం వ్యక్తం చేశారు.ఏరోమార్ట్ 2026 సదస్సులో జాతీయ భద్రతా సలహా మండలి సభ్యుడు డా. జి. సతీష్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. భారతదేశం ఏరోస్పేస్ రంగంలో శరవేగంగా అభివృద్ధి చెందుతోందని, హైదరాబాద్ ఈ ఎకోసిస్టమ్‌లో కీలక పాత్ర పోషిస్తోందని కొనియాడారు.

# ఆదాయ సమీకరణపై సీరియస్‌గా ఫోకస్ పెట్టండి..

## అధికారులకు సీఎం రేవంత్ ఆదేశాలు

హైదరాబాద్, జులై 1: ఆదాయ సమీకరణపై అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్ర బడ్జెట్‌కు అనుగుణంగా లక్ష్యాలు సాధించాలంటే ఆదాయ సమీకరణపై సీరియస్‌గా దృష్టి సారించాలన్నారు. ఊఓఆం, ఎఉఎఎఅ, కమర్షియల్ ట్యాక్సెస్, ఎక్సైజ్‌తో పాటు వివిధ శాఖలకు సంబంధించి లీకేజీలు లేకుండా జాగ్రత వహించాలని సూచించారు. ఎమ్‌సీఆర్‌హెచ్‌ఆర్‌డీ(లో రాష్ట్ర ప్రభుత్వ ఆదాయ సమీకరణపై సమీక్ష నిర్వహించిన సీఎం.. అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు ఇచ్చారు. ఆదాయ సమీకరణకు సంబంధించి ఛేజింగ్ సెల్ నేర్పాటు చేసుకుని నిరంతరం ఫాలోఅప్ చేయాలన్నారు.అనుకున్న స్థాయిలో పనిచేయాలంటే శాఖలవారీగా డిపార్ట్‌మెంట్స్ సామర్థ్యాన్ని మరింత



మెరుగుపరుచుకోవాలని సీఎం సూచించారు. ంఎ టెక్నాలజీని ఉపయోగించుకుని లబ్ధిదారుల జాబితాను డీబీటీ(ఆఐ)కి అనుసంధానం చేసుకోవాలని ఆదేశించారు. పెండింగ్ ప్రాజెక్టులను, ఇతర పనులను పూర్తి చేసేందుకు అనుగుణంగా బడ్జెట్‌ను తయారు చేసుకోవాలన్నారు. భూసేకరణను మొదటి ప్రాధాన్యంగా తీసుకోవాలని సూచనలు చేశారు. ఊహాజనిత బడ్జెట్ కాదని.. వాస్తవికత ఆధారంగానే బడ్జెట్‌ను రూపొందించుకోవాలని అధికారులకు తెలిపారు. వివిధ శాఖలకు అవసరమైన అన్ని రకాల సహకారం అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. ఆదాయం పెంపు, నిధుల సమీకరణ విషయంలో నిర్లక్ష్యం వీడాల్సిందే అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, సలహాదారులు రామకృష్ణారావు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

---

# రూ.10 పరేషాన్.. మార్కెట్‌లో తగ్గిన చలామణి

## పెరిగిన డిజిటల్ చెల్లింపులు

## చిన్న నోట్ల లభ్యత పెరిగితే సౌకర్యవంతం

జఫర్‌గడ్(వరంగల్): ఒకప్పుడు చేతిలో ముడుచుకుని ఉండే రూ. 10 నోటు.. నెమ్మదిగా కనుమరుగవుతోంది. టీ కప్పు, బస్సు టికెట్, చిన్న చిన్న కొనుగోళ్లకు కీలకపాత్ర పోషించేంది. వీటి చలామణి తగ్గిపోవడంతో వినియోగదారులు, వ్యాపారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చిరు వ్యాపారుల వద్ద ఏదైనా వస్తువు కొనుగోలు చేసినపుడు రూ. 100 నోటు ఇస్తే వ్యాపారులు తిరిగి ఇవ్వాల్సిన చిల్లరకు నానా తంటాలు పడుతున్నారు. గతంలో రూ. 1, రూ. 2 చెల్లింపులకు బదులు చాక్లె ట్లు, బిస్కెట్లు, వక్కపొడి వంటివి ఇచ్చేవారు. కానీ రూ. 10 ఏమి ఇవ్వాలని వ్యాపారులు ఆలోచనలో పడ్డారు.కరోనా తర్వాత డిజిటల్, ఆన్‌లైన్ చెల్లింపులు పెరిగాయి. ప్రభుత్వాలు డిజిటల్ చెల్లింపులను ప్రోత్సహించడంతో అన్ని వర్గాల ప్రజలు ఆన్‌లైన్ చెల్లిం పులకు అలవాటు పడిపోయారు. చిన్నపాటి చెల్లిం పులకు ఫోన్‌పే, గూగుల్ పే వంటివి ప్రత్యేకంగా వ్యాలెట్ రూపంలో సులభతర చెల్లింపులు అనువ తిస్తున్నాయి. దీంతో దుకాణాలు, వీధి వ్యాపారులు, చిన్న దుకాణాల్లో సైతం డిజిటల్ చెల్లింపులు పెరిగిపోయాయి. దీంతో రూ. 5, రూ. 10 లావాదేవీలకు కూడా వినియోగదారులు నోట్లు ఇవ్వడం లేదు. క్రమంగా రూ. 10 నోటు బదలాయింపు జరగకపోవడం వల్ల వ్యాపారులు, వినియోగదారుల వద్ద అందు బాటులో లేకుండా పోయింది.

# రాజస్థాన్‌లో ఘోర రోడ్డు ప్రమాదం..

## ఏడుగురి సజీవదహనం

దౌసా, జులై 1: రాజస్థాన్‌లో ఈ తెల్లవారుజామున ఘోర రోడ్డుప్రమాదం చోటుచేసుకుంది. దౌసా జిల్లాలో ప్రయాణికులతో వెళ్తున్న ఓ బస్సు, నిలిపి ఉంచిన ట్రక్కును బలంగా ఢీకొట్టింది. ప్రమాదం జరిగిన వెంటనే వాహనాల్లో మంటలు చెలరేగడంతో ఘటనా స్థలంలోనే ఏడుగురు ప్రయాణికులు సజీవదహనమ య్యారు.స్థానిక సమాచారం ప్రకారం.. బస్సు వేగంగా వెళ్తూ రోడ్డు పక్కన ఉన్న ట్రక్కును వెనుక వైపు నుంచి వేగంగా ఢీకొట్టింది. ఢీకొట్టిన తీవ్రతకు క్షణాల వ్యవధిలోనే బస్సులో భారీగా మంటలు వ్యాపించాయి. ప్రయాణికులు నిద్రమత్తులో ఉండటంతో ఏం జరుగుతుందో తెలుసుకునే లోపే మంటలు బస్సు మొత్తాన్ని చుట్టుముట్టాయి.ఏడుగురు ప్రయాణికులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మరో ఐదుగురు ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు. వారిని వెంటనే సమీపంలోని ఆస్పత్రికి తరలించి అత్యవసర చికిత్స అందిస్తున్నారు. 22 మంది ప్రయాణికులు స్వల్ప గాయాలతో ఈ ప్రమాదం నుంచి బయటపడ్డారు.

# ప్రజా పథకాలపై ప్రత్యేక దృష్టి

## మంత్రిత్వశాఖల కార్యదర్శులతో మోదీ

దిల్లీ: వ్యాపారాన్ని, ప్రజల జీవనాన్ని సరళతరం చేయడానికి, స్వయం సమృద్ధిని ప్రోత్సహించడానికి చేపట్టాల్సిన సంస్కరణలను ప్రధాని నరేంద్రమోదీ సమీక్షించారు. ప్రజల జీవితాలపై స్పష్టమైన ప్రభావం కనిపించే పథకాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. మంగళవారం సాయంత్రం ఆయన ఈ మూడు అంశాలపై కేంద్ర ప్రభుత్వ మంత్రిత్వశాఖల కార్యదర్శులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. రెండు నెలల వ్యవధిలో ఇలా ఉన్నతాధికారులతో ఆయన సమావేశం కావడం ఇది రెండోసారి. నియంత్రణల తొలగింపు, ఇతరత్రా తీసుకురావాల్సిన సంస్కరణలపై చర్చ ప్రధానంగా సాగింది. ప్రధాని దార్శనికతను కార్యరూపంలోకి తీసుకురాదగ్గ చర్యలుగా మార్చేందుకు చేస్తున్న ప్రయత్నాలను కార్యదర్శులు వివరించారు. ఆయా రంగాలకు ఎదురవుతున్న సవాళ్లు, సేవల అందజేతకు తమ వ్యూహాలను ప్రధానికి తెలిపారు. శాఖలవారీగా ఎవరికివారు గిరి గీసుకుని కూర్చోవడం కాకుండా ప్రభుత్వం యావత్తు ఒకటే అనే రీతిలో పనిచేయాల్సిన అవసరం ఉందని మోదీ చెప్పారు. శాఖల మధ్య



సమన్వయానికి, ఒకరి నిర్ణయాలను ఒకరు తెలుసుకునేందుకు 'పీఎం గతిశక్తి'ని వినియోగించుకోవాలని తెలిపారు.

**హర్మూజ్‌లో స్వేచ్ఛా రవాణా ఎంతో ముఖ్యం**

హర్మూజ్ జల సంధిలో స్వేచ్ఛా రవాణా భారత్‌తోపాటు ప్రపంచానికి ఎంతో ముఖ్యమని ప్రధాని మోదీ పునరుద్ఘాటించారు. అన్ని సమస్యలనూ చర్చలు, దౌత్యం ద్వారా పరిష్కరించుకోవాలన్న భారత్ వైఖరిని మరోసారి నొక్కి చెప్పారు. మంగళవారం ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్‌తో ఆయన ఫోన్‌లో సంభాషించారు.

# ఢిల్లీలో ఇజ్జత్ లేకపోతే ఎందుకు పోతున్నవ్.. నువ్వు నడుపుతున్న రాష్ట్రాన్ని నువ్వే తిట్టడం ఏం దరిద్రం : కేటీఆర్




ఒక అల్లుడు.. స్టీ రామారావు చెప్పినట్టు ఒక అంగుష్ఠ మాత్రుడు.. ఒక తుచ్ఛుడు ఈ రోజు మన రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉండటం తెలంగాణ ప్రజల, ఈ రాష్ట్రం దురదృష్టమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. తెలంగాణభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ.. ఎంతటి అల్లుడైనా.. ఎంతటి తుచ్ఛుడైనా నిజానికి నేను దరిద్రుడిని అనే మెడలో బోర్డు వేసుకుని తిరుగడు. కానీ రేవంత్‌రెడ్డి స్పెషాలిటీ ఏంటంటే ఆయన మైకు మీదనే నోటికొచ్చినట్టు మాట్లాడుతుంటడన్నారు.దివాళా తీశాం.. దివాళా తీశాం.. ఒక్కసారి కాదిది. రెండున్నరేళ్లలో ఒకసారి తెలంగాణను ఎయిడ్స్ రోగి అంటడు. ఇంకోసారి క్యాన్సర్ పేషంట్ అంటడు.. దివాళా తీసిందని మాట్లాడిన దివాళాకోరు మాటలకైతే లెక్కనే లేదు. అది చూసిన తర్వాతనే బాధ అనిపించింది. వాస్తవమేంటంటే ఇంతటి భావదారిద్ర్యం బహుశా దేశచరిత్రలో ఏ ముఖ్యమంత్రిలో కూడా ఎన్నడూ చూసి ఉండం. మీ అదృష్టం బాగుంది.. జాక్‌పాట్ కొట్టారు. ప్రజలు మార్పు అని మీరు చెప్పిన డైలాగులు విశ్వసించారు. మీకు అవకాశం ఇచ్చారు. 30 నెలలు అయిపోయింది.. మీ పరిపాలనకు 50 శాతం మీకిచ్చిన అవకాశం అయిపోయింది.. ఇప్పటికైనా ప్రజలకు మీ ప్రభుత్వంలో మీరేం చేశారో నాలుగు మంచి మాటలు చెప్పండని కేటీఆర్ హితవు పలికారు.ప్రజలకు మీరిచ్చిన హామీల్లో ఎన్ని నెరవేర్చారు. లేదంటే ఒక జిల్లాకు పోతే ఆ జిల్లాకు మీరు చేసిన అభివృద్ధి.. మీ వల్ల జరిగిన మంచి పనులు అవి చెప్తారేమో అని చూస్తున్నం. కానీ ఇంత రాజకీయ భావదారిద్ర్యం, ఇంత విచిత్రమైన పరిస్థితి భారతదేశంలో ఏ రాష్ట్రంలో ఏ నాయకుడు కూడా ఇలా ఉండడు.. ఎంతో మందిని చూశాం.. ముఖ్యమంత్రులు, ప్రధానమంత్రులను చూశాం.. కానీ ఎవరిలో కూడా ఇంతటి భావదారిద్ర్యం మేమైతే చూడలేదు.

---



# గ్రేటర్ హైదరాబాద్ లోని నిరుపేదలకు తీపికబురు..

## 7 చోట్ల మీకు ఇందిరమ్మ ఇళ్ళు!

ఇల్లు లేని నిరుపేదల సొంతింటి కల నిజం చేయటానికి సంకల్పించిన తెలంగాణా ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ళ పథకం ద్వారా పేదలకు శుభవార్త చెప్పింది. గూడు లేని వారికి గూడు కల్పించే పనిలో ఉంది. ఈ క్రమంలో ఇప్పటికే ప్రతీ జిల్లాలో నియోజకవర్గ స్థాయిలో ఇళ్ళ నిర్మాణాలు, గృహ ప్రవేశ కార్యక్రమాలు నిర్వహిస్తోంది. ఇక తాజాగా హైదరాబాద్ లో ఇల్లు లేని నిరుపేదలను దృష్టిలో పెట్టుకుని వారికి ఇందిరమ్మ ఇళ్ళు ఇచ్చేందుకు కసరత్తు చేస్తోంది. నిరుపేదలఇళ్ళ కోసం ప్రభుత్వ కసరత్తు ఈ క్రమంలో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో కూడా భూముల గుర్తింపు పనులు తీవ్రంగా సాగుతున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టమైన ఆదేశాలతో రెవెన్యూ మరియు గృహనిర్మాణ శాఖల అధికారులు ప్రభుత్వ భూములను సర్వే చేస్తున్నారు. వివాదాలు లేని ప్రభుత్వ భూములను ఎంపిక చేసే ప్రక్రియను వేగవంతం చేశారు. ఇప్పటికే నగరంలోని ఏడు ముఖ్య ప్రాంతాల్లో స్థలాల ఎంపిక ప్రక్రియ పూర్తి కావడం గమనార్హం. ఈ ప్రాంతాల్లో ఇళ్ళ నిర్మాణానికి ప్లాన్ నాంపల్లి నియోజకవర్గంలోని కుల్సుంపురలో 4.3 ఎకరాల్లో 620 ఇళ్ల టవర్ నిర్మాణం, మల్లేపల్లిలో 4.20 ఎకరాల్లో 680 ఫ్లాట్లు, రెడ్‌హిల్స్‌లో 2 ఎకరాల్లో 270 ఫ్లాట్లు నిర్మించనున్నారు. మలక్‌పేటలో ఓల్డ్ క్వార్టర్స్ ఆర్‌బీ కాలనీలో 4.7 ఎకరాల్లో 630 ఫ్లాట్లు, గడ్డిఅన్నారంలో 9.11ఎకరాల్లో 1,400 ఫ్లాట్లు, బహదూర్‌పురలో ఫారూఖ్‌నగర్‌లో 4 ఎకరాల్లో 600 ఫ్లాట్లు, కూకట్‌పల్లిలో 5 ఎకరాల హౌసింగ్ బోర్డు స్థలంలో ఇళ్ల నిర్మాణం చేయటానికి నిర్ణయించారు . ఈ ప్రాంతాలలో స్థలాలు అధికారికంగా గుర్తింపు మిగతా నియోజకవర్గాల్లో కూడా భూముల గుర్తింపు కొనసాగుతోంది. మేడ్చల్‌లో పోచారం ఎల్ఐజీ కాలనీ, ఖైరతాబాద్‌లో హకీంపేట్ దర్గా ప్రాంతం, జూబ్లీహిల్స్, యూసుఫ్‌గూడ, మల్కాజిగిరి, రాజేంద్రనగర్, ఉప్పల్, ఎల్‌బీనగర్ తదితర ప్రాంతాల్లో స్థలాలను అధికారులు గుర్తించారు. బండ్లగూడలోని తట్టిఅన్నారం, ఫతుల్‌గూడ వంటి చోట్ల ఇప్పటికే స్వాధీనం చేసుకున్న ప్రభుత్వ భూములను వినియోగించనున్నారు. హైదరాబాద్ లో అర్హులైన పేదలకు సొంతిల్లు ఈ పథకం ద్వారా హైదరాబాద్‌లోని అర్హులైన పేదలు, కార్మికులు, నిర్మాణ కార్మికులు వంటి వర్గాలు బహుళ అంతస్తుల ఇళ్లలో సొంత నివాసం పొందుతారు. వివాదాలు లేని స్థలాలను మాత్రమే ఎంపిక చేయడం ద్వారా నిర్మాణం విషయంలో ఇబ్బంది ఎదురు కాదని భావిస్తున్నారు. ంశ్రీబనీ ఖీవజీట టీటీడీ తరహాలో యాదాద్రి బోర్డు.. చైర్మన్ గా ప్రముఖ పారిశ్రామికవేత్త, చిరంజీవి సతీమణికి స్థానం త్వరలో వీరికి సొంతిల్లు అధికారులు క్షేత్ర స్థాయి పర్యటనలు చేసి నివేదికను త్వరలో సమర్పించనున్నారు. దీని తర్వాత ఆయా ఎంపిక చేసిన స్థలాలలో పేదలకు ఇళ్ళ నిర్మాణం చేపడతారు. అయితే స్థలం లేని నిరుపేదలు కావటం తో వీరికి బహుళ అంతస్తుల భవనాలలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళు ఇస్తారు.

# సంపాదకీయం

గురువారం, జులై 02, 2026

## మారిన ఆప్ టెంపుల్ రన్

జాబ్ ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ప్రభుత్వం రాష్ట్రంలోని 22 పట్టణాల్లో ప్రతీ సోమవారం సాయంత్రం "ఏక్ శామ్ శివ్ కా నామ్" కార్యక్రమాలు నిర్వహిస్తోంది. కార్యక్రమాల్లో శివుని పేరిట భజనలు, పూజలు నిర్వహించి, ధార్మిక సంస్కృతిని ప్రజల్లోకి తీసుకెళ్తున్నారు. "జై శ్రీరాం", "హర హర మహాదేవ్" నినాదాలు ఇచ్చి, ప్రభుత్వ నిధులతోనే ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అమృత్‌సర్‌లోని వాల్మీకి ఆశ్రమం అభివృద్ధి, పాటియాలాలో కాళీమాత ఆలయ నిర్మాణం వంటి ప్రకటనలు కూడా చేశారు. ముఖ్యమంత్రి తీర్థయాత్ర యోజన కింద సాలాసర్ బాలాజీ, ఖాతూశ్యాం, మథుర-బృందావన్, హృషికేష్-హరిద్వార్, ఆనంద్‌పూర్, అమృత్‌సర్ వంటి క్షేత్రాలకు ప్రజలను తీసుకెళ్లే హామీ ఇచ్చారు. ఈ పథకాలను పార్టీ కన్వీనర్ అర్వింద్ కేజ్రీవాల్ ప్రకటించారు. సీఎం భగవంత్ మాన్, కేజ్రీవాల్ ఇద్దరూ కార్యక్రమాలకు హాజరవుతున్నారు. ప్రజలు "జై శ్రీరాం" అని నినదించగా, నాయకులు "జై సియారామ్" అని చెప్పారు. కేజ్రీవాల్ మాట్లాడుతుండగా సీఎం భగవంత్ మాన్‌ను చూసి ప్రజలు చప్పట్లు కొట్టడం గమనార్హం. పంజాబ్‌లో ఆరు నెలల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. పట్టణాల్లో హిందువులు గణనీయంగా ఉండటం, గ్రామాల్లో సిక్కులు ఎక్కువగా ఉండటం వల్ల హిందూ ఓట్లను ఆకర్షించడానికి ఈ కార్యక్రమాలు చేపట్టినట్లు కనిపిస్తోంది. ఆప్ తనను తాను సెక్యులర్ పార్టీగా చెప్పుకుంటూ, ఇప్పుడు స్పష్టంగా హిందూ ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటోంది. సాధారణంగా ఆధ్యాత్మిక, ధార్మిక కార్యక్రమాలు అంటే బీజేపీ గుర్తుకు వస్తుంది. సీఎం అయితే యోగా ఆదిత్యనాథ్ గుర్తొస్తారు. కానీ దేశంలో హిందువుల పునరేకీకరణ నేపథ్యంలో ఇప్పుడు అన్ని పార్టీలు ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇస్తున్నాయి. ఢిల్లీలో రెండోసారి అధికారంలోకి రావడానికి హనుమాన్ చాలీసా పాడిన ఆప్, పశ్చిమ బెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్ కూడా చండీ మంత్రం, హనుమాన్ చాలీసా ఆలపించింది. ఇప్పుడు పంజాబ్‌లో కూడా ఇదే వ్యూహం అనుసరిస్తోంది. అయితే కేజ్రీవాల్ ప్రకటనలు చేయడం, సీఎం భగవంత్ మాన్ వెనకబడి ఉండటం వల్ల పార్టీలో సీఎం, కన్వీనర్ మధ్య సఖ్యత లేదన్న అభిప్రాయం బయటకు వస్తోంది. రామనామం ఓట్లు తెచ్చే అవకాశం ఉందని ఆప్ భావిస్తోంది. దేశంలో రాజకీయ పార్టీలు కులం, మతం ఆధారంగా రాజకీయాలుచేస్తున్నాయి. అయితే ప్రస్తుతం హిందుత్వం బలంగా ఉంది. ఈ నేపథ్యంలో ఒకప్పుడు మైనారిటీలకు మద్దతు ఇస్తూ సెక్యూలరిజం అని చెప్పుకున్న పార్టీలు కూడా ఇప్పుడు హిందూ ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయి. ఆప్ తన మొదటి దశలో "సెక్యులరిజం", "వ్యవస్థ మార్పు" అనే నినాదాలతో అధికారంలోకి వచ్చింది. కానీ ఇప్పుడు హిందూ మెజారిటీ ఓట్లు అవసరమైన చోట హిందూ ధార్మిక కార్యక్రమాలు చేపట్టడం ద్వారా తన వ్యూహాన్ని మార్చుకుంటోంది. పంజాబ్‌లో సిక్కు-హిందూ సమతుల్యత ఉంది. పట్టణాల్లో హిందువులు ఎక్కువగా ఉండటం వల్ల వారి ఓట్లు కావాలంటే ఇలాంటి కార్యక్రమాలు అనివార్యం అని ఆప్ భావిస్తోంది. అయితే ఇది పార్టీ ఆదర్శాలకు విరుద్ధంగా ఉందని విమర్శకులు అంటున్నారు. దేశవ్యాప్తంగా ఆధ్యాత్మిక గమ్యస్థానాలకు జరిగిన ప్రయాణాల్లో 53 శాతానికి పైగా జెన్ జి, యువతరానిదే వాటా ఉండటం గమనార్హం. 2025తో పోలిస్తే ఈ సంఖ్య గణనీయంగా పెరగడం విశేషం. ఈ మార్పు కేవలం ప్రయాణ ధోరణి మాత్రమే కాదు.. యువతలో చోటుచేసుకుంటున్న సాంస్కృతిక, ఆధ్యాత్మిక చైతన్యానికి ప్రతీకగా నిలుస్తోంది. బీచ్‌లు, పార్టీ హబ్‌లు, నైట్‌లైఫ్ గమ్యస్థానాల కంటే దేవాలయాలు, యోగా కేంద్రాలు, ధ్యాన క్షేత్రాల వైపు యువత ఎక్కువగా ఆకర్షితులవుతున్నారు. వారు కేవలం దర్శనం కోసం కాకుండా, స్థానిక సంస్కృతిని అనుభవించడం, ఆధ్యాత్మిక ప్రశాంతతను పొందడం, జీవితానికి అర్థవంతమైన అనుభూతులను జోడించుకోవడం కోసం ఈ ప్రయాణాలను ఎంచుకుంటున్నారు. జెన్ జి తరానికి అత్యంత ఇష్టమైన ఆధ్యాత్మిక గమ్యస్థానంగా తిరుపతి నిలిచింది. ముఖ్యంగా బెంగళూరు?తిరుపతి మార్గం యువ యాత్రికులలో అత్యంత ప్రజాదరణ పొందిన రూట్‌గా అవతరించింది. తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ దర్శనం కోసం లక్షలాది మంది యువకులు ఈ మార్గాన్ని ఎంచుకున్నారు. హైదరాబాద్?తిరుపతి మార్గం కూడా భారీ స్పందనను నమోదు చేసింది. దీంతో దక్షిణ భారతదేశ యువతలో తిరుపతి అత్యంత ప్రాధాన్యమైన పుణ్యక్షేత్రంగా నిలిచింది. తిరుపతి తర్వాత రిషికేశ్, తంజావూరు, వారణాసి(కాశీ), ఉజ్జయిని, నాందేడ్ వంటి ప్రాంతాలు యువ యాత్రికుల మన్ననలు పొందుతున్నాయి. ముఖ్యంగా యోగా, ధ్యానానికి ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన రిషికేశ్‌కు వెళ్లిన వారిలో 59 శాతం మంది జెన్ జి యువతే కావడం విశేషం. మిలీనియల్స్‌ను కలుపుకుంటే దాదాపు మొత్తం సందర్శకుల్లో యువతరవే అధికంగా కనిపించింది. అలాగే చెన్నై?తంజావూరు, ఇండోర్?ఉజ్జయిని మార్గాలు కూడా యువ ప్రయాణికుల ఆదరణను పొందాయి. ఉజ్జయినిలోని మహాకాళేశ్వర్ ఆలయానికి 2025 డిసెంబర్ చివరి వారం నుంచి 2026 జనవరి ప్రారంభం వరకు 12 లక్షల మందికి పైగా భక్తులు తరలివచ్చారు. వారణాసి, పూరీ, అమృత్‌సర్, హరిద్వార్ వంటి సంప్రదాయ ఆధ్యాత్మిక కేంద్రాలు కూడా యువతతో కిటకిటలాడుతున్నాయి. వారణాసిలోని కాశీ విశ్వనాథ ఆలయానికి 2026 నూతన సంవత్సర రోజునే ఐదు లక్షల మందికి పైగా భక్తులు చేరుకోవడంతో క్యూలు మూడు కిలోమీటర్ల మేర విస్తరించాయి. మరోవైపు అయోధ్యలో రామ మందిర ప్రభావంతో సందర్శకుల సంఖ్య భారీగా పెరిగింది. పూరీ జగన్నాథ ధామ్‌లో కూడా యాత్రికుల రద్దీ రికార్డు స్థాయికి చేరుకుంది. మొత్తం మీద, ఈ కార్యక్రమాలు ఆప్‌కు హిందూ ఓట్లు తెచ్చే అవకాశం ఉందా లేదా అనేది ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాతే తెలుస్తుంది. రాజకీయాల్లో "సెక్యులరిజం" అనేది చాలా సార్లు సందర్భానుసారం మారిపోతుందని ఈ సంఘటన మరోసారి నిరూపిస్తోంది.

- ఎడిటర్

# సీబీఎస్ఈలో త్రిభాష విధానం

న్యూఢిల్లీ, జూలై 1, (న్యూస్ పల్స్) జాతీయ విద్యా విధానం 2020 అమలులో భాగంగా సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ ( 2026-27 విద్యా సంవత్సరం నుంచి కొత్త త్రిభాషా విధానాన్ని అమలు చేయనుంది. ఈ మేరకు భాషా విద్యకు సంబంధించిన సమగ్ర మార్గదర్శకాలను విడుదల చేసింది. విద్యార్థుల్లో బహుభాషా నైపుణ్యాలను పెంపొందించడం, భారతీయ భాషల పట్ల అవగాహన పెంచడం, విద్యను మరింత ఆచరణాత్మకంగా తీర్చిదిద్దడం ఈ విధానం ప్రధాన లక్ష్యమని బోర్డు వెల్లడించింది. కొత్త నిబంధనల ప్రకారం విద్యార్థులు మూడు భాషలను అభ్యసించాల్సి ఉంటుంది. వీటిలో కనీసం రెండు భారతీయ భాషలు తప్పనిసరిగా ఉండాలి. మూడవ భాష భారతీయమైనా లేదా విదేశీ భాషైనా కావచ్చు. అయితే మిగిలిన రెండు భాషలు భారతీయ భాషలై ఉండాలి. 2026-27 విద్యా సంవత్సరంలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు కొత్త త్రిభాషా విధానం వర్తించదు. వారు ప్రస్తుతం అమలులో ఉన్న విధానం ప్రకారమే రెండు భాషలతో తమ విద్యను పూర్తి చేయవచ్చు. అదనంగా మూడవ భాషను తీసుకోవాల్సిన అవసరం లేదు. 2026-27లో 9వ తరగతిలో చేరే విద్యార్థులందరూ మూడు భాషలను అభ్యసించాల్సి ఉంటుంది. ఇప్పటికే రెండు భారతీయ భాషలను చదువుతున్న విద్యార్థులు తమ మూడవ భాషగా ఇంగ్లీష్, ఫ్రెంచ్ లేదా ఇతర భాషలను ఎంచుకోవచ్చు. ఒక భారతీయ భాష, ఒక విదేశీ భాష చదువుతున్నవారు మాత్రం మూడవ భాషగా తప్పనిసరిగా మరో భారతీయ భాషను ఎంపిక చేసుకోవాలి. రెండు విదేశీ భాషలను చదువుతున్న విద్యార్థులకు ప్రత్యేక మినహాయింపు కల్పించినప్పటికీ, అదనంగా ఒక భారతీయ భాషను తప్పనిసరిగా నేర్చుకోవాల్సి ఉంటుంది. మూడవ భాషకు బోర్డు పరీక్ష ఉండదు9వ తరగతి విద్యార్థులకు మూడవ భాషకు సంబంధించిన మూల్యాంకనం పాఠశాల స్థాయిలోనే నిర్వహించబడుతుంది. 10వ తరగతికి చేరుకున్న తర్వాత కూడా ఆ భాషకు సంబంధించి బోర్డు పరీక్ష ఉండదని స్పష్టం చేసింది. దీనికి అవసరమైన పాఠ్యపుస్తకాలు, అధ్యయన సామగ్రిని అందించనున్నాయి. ప్రస్తుతం 6, 7, 8వ తరగతుల్లో చదువుతున్న విద్యార్థులు భవిష్యత్తులో 9వ, 10వ తరగతులకు చేరుకున్నప్పుడు త్రిభాషా విధానం పూర్తిగా అమల్లోకి వస్తుంది. 2026-27లో 6వ తరగతి మరియు అంతకంటే తక్కువ తరగతుల విద్యార్థుల కోసం భవిష్యత్తులో మూడవ భాషకు సంబంధించిన బోర్డు పరీక్షను కూడా ప్రవేశపెట్టే అవకాశం ఉందని తెలిపింది. చట్టం-2016 ప్రకారం దివ్యాంగ విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించనున్నారు. విదేశాల్లోని పాఠశాలల విద్యార్థులు, విదేశాల నుంచి భారతదేశానికి తిరిగి వచ్చే విద్యార్థులకు మూడవ భారతీయ భాష నుంచి మినహాయింపు ఇవ్వబడుతుంది. అలాగే తల్లిదండ్రుల బదిలీల కారణంగా రాష్ట్రాలు మారిన విద్యార్థులు తమ పాత భాషా విధానాన్ని కొనసాగించేందుకు అవకాశం ఉంటుంది. కొత్త విధానాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు అర్హత కలిగిన ఉపాధ్యాయులు, పదవీ విరమణ చేసిన అధ్యాపకులు, పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచర్ల సేవలను వినియోగించుకోవాలని సూచించింది. అలాగే ఆన్‌లైన్, హైబ్రిడ్ బోధన విధానాలను కూడా ఉపయోగించుకునేందుకు పాఠశాలలకు అనుమతి ఇచ్చింది. విద్యార్థులపై అదనపు పరీక్షల భారం మోపడం తమ ఉద్దేశం కాదని, భారతీయ భాషలతో వారిని అనుసంధానించి బహుభాషా నైపుణ్యాలను పెంపొందించడమే ఈ విధానం ప్రధాన ఉద్దేశమనిస్పష్టం చేసింది.

# వందేళ్లలో మూడోసారి కరువు...

### జూలై రెండో వారం నుంచి వానలు పడే అవకాశం

న్యూఢిల్లీ, జూలై 1, (న్యూస్ పల్స్)గడిచిన వందేళ్లలో జూన్ నెలలో అత్యల్ప వర్షపాతం నమోదవ్వడం ఇది మూడోసారి. 1927 - 2026 మధ్య 2009లో 87.5 మిల్లీ మీటర్లు, 2014లో 92.1 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. మూడు అత్యల్ప వర్షపాతాలు కూడా ఇరవై ఏళ్లలోనే నమోదవ్వడం విశేషం. ముఖ్యంగా మధ్య భారతదేశంలో వర్షపాతం లోటు అత్యధికంగా 54 శాతం ఉందని వాతావరణ శాఖ చెబుతోంది. ఈ లక్షణాలు అన్నీ చూస్తుంటే ఎల్‌నినో పరిస్థితులను చూయిస్తుందని నిపుణులు చెబుతున్నారు. వర్షాకాలం మొదలైనా దేశంలో ఎక్కడా చినుకు జాడే కనిపించలేదు. గత వందేళ్లలో జూన్‌లో ఇంత తక్కువ వర్షపాతం నమోదవ్వడం ఇది



మూడోసారి. భారత వాతావరణశాఖ గణాంకాల ప్రకారం జూన్ నెలలో 42 శాతం లోటు వర్షంపాతం నమోదైంది. 1927 - 2026 మధ్య జూన్‌లో ఇంత తక్కువ వర్షపాతం నమోదవ్వడం ఇది మూడోసారి. జూన్ నెలలో దేశవ్యాప్తంగా సాధారణంగా 157.7 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదవ్వాలి. కానీ ఇప్పటి వరకు కేవలం 92.2 మిల్లీ మీటర్ల వర్షపాతమే నమోదైంది. ఒకవేళ నెలాఖరు రోజున వర్షాలు కురిసినా 100 మిల్లీ మీటర్ల వద్దే ఆగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. దాంతో ఈ ఏడాది జూన్ నెలలోనే కరువు ఛాయలు కనిపిస్తున్నాయని, ఎల్‌నినో ప్రభావం అప్పుడే మొదలైందా అని అందరూ అనుకుంటున్నారు. గత శతాబ్దంలో జూన్ నెలలో 92.2 మిల్లీ మీటర్ల కంటే తక్కువ వర్షపాతం రెండు సార్లు నమోదైంది. 2009లో 87.5 మిల్లీ మీటర్లు, 2014లో 92.1 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. ఈ రెండూ కూడా గత 20 ఏళ్లలోనే రావడం గమనార్హం. దీన్ని బట్టి వర్షపాతం ఏటికేడు తగ్గుతుందని నిపుణులు చెబుతున్నారు. దేశంలోని అన్ని ప్రాంతాల్లోనూ లోటు వర్షపాతం నమోదైనా అత్యధిక లోటు మాత్రం మధ్య భారతదేశంలోనే. మధ్య భారతంలో 54 శాతం లోటు ఉంటే.. తూర్పు, ఈశాన్య భారతంలో 41 శాతం లోటు, వాయువ్య భారతంలో 30 శాతం లోటు, దక్షిణ భారతంలో 28 శాతం లోటు వర్షపాతం నమోదైందని వాతావరణ శాఖ వెల్లడించింది. దేశంలోని నాలుగు ప్రధాన ప్రాంతాల్లో ఒకేసారి ఇంత భారీ వర్షాభావం నమోదవడం అరుదైన విషయమని వాతావరణ శాఖ నిపుణులు చెబుతున్నారు. ఈ పరిస్థితులకు ఎల్‌నినో ప్రభావమే ప్రధాన కారణమై ఉండొచ్చని నిపుణులు భావిస్తున్నారు. ఎల్‌నినో ప్రభావం మోస్తరు స్థాయికి చేరువవుతున్నట్లు తెలుస్తోంది. ఈ ప్రభావంతో నైరుతి రుతుపవనాలు బలహీనపడుతున్నాయని అంచనా వేస్తున్నారు. అయితే, భారత వాతావరణ శాఖ అంచనాల ప్రకారం జూలై తొలి వారంలో దేశంలోని చాలా ప్రాంతాల్లో విస్తృతంగా వర్షాలు కురిసే అవకాశం ఉంది. దీంతో వర్షాభావ పరిస్థితి కొద్దిమేర తగ్గే అవకాశం ఉందని వాతావరణ శాఖ చెబుతోంది

# భూమిల దొరికిన బంగారం...

### ఎవరిది... కొత్త పంచాయితీ



వరంగల్, జూలై 1 (న్యూస్ పల్స్) మనదేశంలో భూములు కొనుగోలు చేసిన వారికే చెందుతాయి. అమ్మిన వాళ్లకు డబ్బులు లభిస్తాయి.. భూములు ఎవరు కొనుగోలు చేసినా.. ఎవరు విక్రయించినా.. శాశ్వత హక్కుదారు మాత్రం ప్రభుత్వమే. అందువల్ల భూమిలో లభించే ప్రతి విలువైన ఖనిజాలు ఇతర వస్తువులు ఏదైనా సరే ప్రభుత్వానికే దక్కాలి. ఒకవేళ భూయాజమానులు ముందుగా దొరికిన వస్తువులకు సంబంధించి సమాచారాన్ని పోలీసులకు చెబితే అప్పుడు వారికి కొంత వాటా లభిస్తుంది. ఇదంతా ఎందుకు చెప్తున్నామంటే.. జరిగిన స్టోరీ అటువంటిది కాబట్టి.. ఉమ్మడి వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం కోపాకులపాడు గ్రామంలో ఓ ఆరు ఎకరాల వ్యవసాయ భూమి ఉంది.. ఈ భూమి రోడ్డు పక్కనే ఉంటుంది. పైగా మెట్ట భూమి. ఇందులో గత నెలలో కూలీలు పనిచేస్తుండగా బంగారం లభించింది. ఆ బంగారం భారీ ఎత్తున ఉందని తెలుస్తోంది. కూలీలకు బంగారం దొరికిన విషయం భూ యజమానికి తెలిసింది. దీంతో ఆయన కూలీలను నిలదీస్తే అసలు విషయం చెప్పారు. దీంతో వారంతా వాటాలు వేసుకున్నారు. ఇక్కడితోనే ఈ విషయం ఆగిపోతే బాగుండేది. కానీ బంగారం దొరికిన విషయం.. వాటాలు వేసుకున్న విషయం గతంలో ఈ భూమి అమ్మిన వ్యక్తికి తెలిసింది. దీంతో ఆయన నేరుగా పోలీసులను సంప్రదించారు. "నేను గతంలో భూమి విక్రయించాను. ఆ భూమిలో ఇప్పుడు బంగారం లభించింది. ఆ బంగారం లో నాక్కూడా వాటా ఇవ్వాలి అంటూ" పోలీసులకు ఫిర్యాదు చేశాడు. రంగంలోకి దిగిన పోలీసులు అసలు విషయాలను మొత్తం బయటపెట్టారు. లోతుగా విచారణ సాగించారు. బంగారాన్ని స్వాధీనం చేసుకునే ప్రక్రియ మొదలుపెట్టారు. వాస్తవానికి ఆ భూములలో లభించిన బంగారం పాత యజమానికి చెందదు. అసలు అతడికి ఆ భూమి మీద ఎటువంటి హక్కులు ఉండవు. కొత్త యజమానికి కూడా ఆ బంగారం మీద అధికారం ఉండదు. ఈ భూమికి శాశ్వత యజమాని ప్రభుత్వమే కాబట్టి.. ప్రభుత్వం మాత్రమే స్వాధీనం చేసుకుంటుంది. పైగా ఈ ప్రాంతంలో గతంలో ఒక పురాతన ఆలయం ఉండేదని.. ఒక సందర్భంలో పురాతన వస్తువులు కూడా లభించాయని ప్రచారంలో ఉంది. ఇప్పుడు లభించిన బంగారం వెనుక వందల, వేల సంవత్సరాల చరిత్ర గనుక ఉంటే కచ్చితంగా పురావస్తు శాఖ రంగంలోకి దిగుతుంది. అప్పుడు ఎవరు ఎంత మొత్తుకున్నా సరే బంగారంలో వాటా ఇవ్వరు. విషయం బయటపడింది కాబట్టి పోలీసులు కూడా దీన్ని సెటిల్ చేసే అవకాశం లేదు. కాబట్టి దొరికిన బంగారం ప్రభుత్వానికి వెళుంది. గతంలో భూమి అమ్మిన యజమాని.. ఇప్పుడు కొనుగోలు చేసిన వ్యక్తి జస్ట్ నిశ్శబ్దంగా ఉండటమే మంచిది. లేకుంటే కేసులు పెట్టి లోపల వేసే ప్రమాదం ఉంది..

# మంత్రుల మధ్య కోల్డ్ వార్...

హైదరాబాద్, జూలై 1, (న్యూస్ పల్స్)రాష్ట్రానికి సంబంధించి పరిపాలన సాగించే సచివాలయంలో అందరి మంత్రులకు.. అధికారులకు పేషీలు ఉంటాయి. ముఖ్యమంత్రికి విశాలవంతమైన ఛాంబర్ ఉంటుంది. దానికి తోడు అతిపెద్ద ఎల్ఈడి స్క్రీన్ ఉంటుంది. దానిద్వారా ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్.. ఇతరత్రా అంశాలను చర్చిస్తారు. కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పటి నుంచి తెలంగాణ రాష్ట్రంలో ఇది కొనసాగుతోంది. గతంలో ఉన్న ముఖ్యమంత్రులు కేవలం కేవలం ఎల్ఈడి స్క్రీన్ ల ద్వారానే ఈ వ్యవహారాలను సాగించేవారు. కెసిఆర్ ముఖ్యమంత్రి అయిన తర్వాత భారీ ఎల్ఈడి స్క్రీన్ లను ఏర్పాటు చేశారు. నాడు ప్రగతిభవన్లో.. ఆ తర్వాత కొత్త సచివాలయంలో కేసీఆర్ ఈ సదుపాయాన్ని కల్పించుకున్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా నాటి కెసిఆర్ మాదిరిగానే అతిపెద్ద ఎల్ఈడి స్క్రీన్ నుంచి వివిధ రకాల వ్యవహారాలు సాగిస్తున్నారు. రాష్ట్రానికి సంబంధించిన అనేక అంశాలను దీని ద్వారానే పరిశీలిస్తున్నారు. ఈ ఎల్ఈడి స్క్రీన్ ద్వారానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్నారు. ఇటీవల మహిళా సంఘాల నేతలతో ముఖ్యమంత్రి ఇలానే వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి మాట్లాడారు.. ముఖ్యమంత్రి వరకైతే పెద్దగా ఇబ్బంది లేదు. కానీ తెలంగాణ సచివాలయంలో ఇద్దరు మంత్రులు ముఖ్యమంత్రి స్థాయిలోనే సదుపాయాలు కోరుకుంటున్నారు. ఈ విషయం భారత రాష్ట్ర సమితి అనుకూల సోషల్ మీడియా వింగ్ ద్వారా బయటికి వచ్చింది. ఇది ఆరోపణ లేదా వాస్తవంగా జరిగిందేనా అనే విషయాలను పక్కన పెడితే.. మొత్తానికి అయితే ఆ ఇద్దరు మంత్రుల వ్యవహారం రచ్చ రచ్చ అవుతోంది. ఆ ఇద్దరు మంత్రులు తమకు సొంతంగా ఎల్ఈడి స్క్రీన్లు కావాలని.. ముఖ్యమంత్రి స్థాయిలోనే తమకు సదుపాయాలు కల్పించాలని కోరారు. వాస్తవానికి ఆ మంత్రుల ఛాంబర్ లో ఎల్ఈడి టీవీలు ఉన్నాయి.

## రెండు రాష్ట్రాలకు కొత్త సీఎంలు

న్యూఢిల్లీ, జూలై 1, (న్యూస్ పల్స్)భారతీయ జనతా పార్టీ కేంద్ర నాయకత్వం మంత్రివర్గంలోనే కాదు.. మొత్తంగా బీజేపీలోనూ సంస్థాగత మార్పులు చేయనుంది. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాల తర్వాత పార్టీలో అత్యంత కీలక చక్రం తిప్పుతున్న జాతీయ ప్రధాన కార్యదర్శి బీఎల్ సంతోష్‌ను ప్రస్తుత బాధ్యతల నుంచి పక్కన పెట్టే ఆలోచనలో అధిష్ఠానం ఉన్నట్లు సమాచారం. సుదీర్ఘ కాలంగా పార్టీ అంతర్గత వ్యవహారాలను, ఎన్నికల వ్యూహాలను శాసిస్తున్న ఆయనను తిరిగి రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ కు పంపేందుకు తెరవెనుక ముమ్మర కసరత్తు జరుగుతోందని ఢిల్లీ రాజకీయ వర్గాల్లో బలంగా వినిపిస్తోంది. ఈ సంస్థాగత మార్పులతో పాటు, కీలక రాష్ట్రాలైన మధ్యప్రదేశ్, రాజస్థాన్ ముఖ్యమంత్రులను కూడా మార్చాలని పార్టీ అగ్రనాయకత్వం ఒక ఖచ్చితమైన ఆలోచనకు వచ్చినట్లు చెబుతున్నారు. ఇరు రాష్ట్రాల్లో తలెత్తిన పరిణామాలు, ప్రభుత్వాల ఇమేజ్ డ్యామేజ్ కావడంపై కేంద్ర పెద్దలు తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వాల పనితీరును గాడిలో పెట్టడమే కాకుండా, రాబోయే సవాళ్లను తట్టుకునేలా కొత్త నాయకత్వాన్ని తీసుకురావడమే లక్ష్యంగా ఈ మార్పులు ఉండబోతున్నాయని విశ్లేషిస్తున్నారు. ముఖ్యంగా మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ కుటుంబం చుట్టూ ముసురుకున్న భారీ భూ కుంభకోణం పణలు పార్టీకి పెద్ద తలనొప్పిగా మారాయి. ఉజ్జయిని పరిసర ప్రాంతాలలో ముఖ్యమంత్రి కుటుంబ సభ్యులు మరియు, రియల్ ఎస్టేట్ సంస్థలు వందలాది ఎకరాల భూస్కామ్‌కు పాల్పడ్డాయని ఆరోపణలు వస్తున్నాయి. ఈ ఉజ్జయిని భూ వ్యవహారం "మహాకాల్ భూమి దోపిడీ"గా రాజకీయంగా తీవ్ర దుమారం రేపడం, జాతీయ స్థాయిలో పార్టీ ప్రతిష్టకు భంగం కలిగించేలా మారడంతో ముఖ్యమంత్రి మార్పు ఖాయమనే సంకేతాలు వెలువడుతున్నాయి. మరోవైపు, రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్‌లాల్ శర్మ పనితీరుపై కూడా అధిష్ఠానం తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు సమాచారం. ఆయన హయాంలో పరిపాలనా లోపాలు, వివాదాస్పద నిర్ణయాలు, పార్టీ శ్రేణులతో సమన్వయ లోపం వంటి అంశాలపై జాతీయ నాయకత్వానికి నివేదికలు అందాయి. క్షేత్రస్థాయిలో ప్రభుత్వంపై వ్యతిరేకత పెరగకుండా ముందస్తు జాగ్రత్తగా అక్కడ కూడా సమర్థుడైన నాయకుడికి పగ్గాలు అప్పగించాలని మోదీ-షా ద్వయం భావిస్తోంది

## కొలిక్కి వచ్చిన విరాళాల కేసు

లక్నో, జూలై 1, (న్యూస్ పల్స్)అయోధ్య రామ మందిరం విరాళాల దుర్వినియోగంలో నిందితులను పోలీసులు అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. ఇప్పుడు ఆ కేసుకు సంబంధించి పోలీసులు పూర్తి వివరాలు సేకరించే పనిలో పడ్డారు. ఈ మేరకు పోలీసులు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అయోధ్య నయాఘాట్ ప్రధాన శాఖలో దాదాపు నాలుగు గంటల పాటు విచారణ నిర్వహించి కీలక ఆధారాలు సేకరించారు. ఈ కేసుకు సంబంధించి అరెస్టయిన ఎనిమిది మందిలో ఏడుగురి బ్యాంక్ ఖాతాలు ఈ శాఖలోనే ఉండటం విశేషం. శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ ప్రధాన ఖాతా కూడా ఇదే శాఖలో ఉంది. ఎనిమిదో నిందితుడి ఖాతా ఫైజాబాద్ ఎస్‌బీఐలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఎస్‌బీఐ మేనేజర్ అనూప్ త్రిపాఠి మాట్లాడుతూ రామాలయ విరాళాల కేసులో అరెస్టయిన ఎనిమిది మంది నిందితుల బ్యాంక్ ఖాతాల వివరాలను పోలీసులు కోరారని, వారికి అవసరమైన మేర సమాచారాన్ని అందించినట్లు తెలిపారు. మూడు నెలల కిందటే రామాలయ విరాళాల లెక్కల్లో అవకతవకలు జరిగే అవకాశం ఉందని, ఎస్‌బీఐ ట్రస్ట్‌తో పాటు అయోధ్య పోలీసులకు ఎవరో సమాచారం ఇచ్చారని.. అయితే ఆ హెచ్చరికను పట్టించుకోలేదని ఎస్‌బీఐకు చెందిన ఓ అధికారి వెల్లడించడం గమనార్హం. కొందరు ట్రస్ట్ అధికారులు హెచ్చరికలు వస్తున్నప్పటికీ అదే సిబ్బందితో నగదు లెక్కింపు చేయించారని తెలిపారు. విరాళాల నగదు లెక్కింపు బాధ్యతను ట్రస్ట్ ఎస్‌బీఐకి అప్పగించినప్పటికీ, కొందరు ట్రస్ట్ అధికారులు తమకు అనుకూలమైన వ్యక్తులను లెక్కింపు బృందంలో చేర్చాలని బ్యాంక్‌పై ఒత్తిడి తీసుకొచ్చినట్లు మరో సీనియర్ బ్యాంక్ అధికారి వెల్లడించారు. ఈ కేసును దర్యాప్తు చేస్తున్న అధికారులు నగదు లెక్కింపు విధానంలో కూడా అనేక లోపాలను గుర్తించినట్లు సమాచారం. లెక్కింపు ప్రక్రియను పర్యవేక్షించేందుకు ప్రభుత్వం అధికారులను కూడా నియమించలేదని దర్యాప్తులో తేలింది. జూన్ 26న పోలీసులు నగదు లెక్కింపు బృందానికి చెందిన ఎనిమిది మందిని అరెస్టు చేశారు. వారిలో అనుకల్ప్ మిశ్రా, లవ్‌కుశ్ మిశ్రా, రామ్‌శంకర్ యాదవ్, మనీష్ యాదవ్, సుభాష్ శ్రీవాస్తవ, అవినాశ్ శుక్లా, రామశంకర్ మిశ్రా, కరుణేష్ పాండే ఉన్నారు. వీరిలో ఏడుగురు ఇళ్లలో సోదాలు నిర్వహించిన పోలీసులు రూ. 79.85 లక్షల నగదు స్వాధీనం చేసుకున్నారు.

# కులాలు లేకుండా రాజకీయం సాధ్యమేనా

విజయవాడ, జూలై 1 జనసేన అధినేత పవన్ కల్యాణ్ లక్ష్యం ఆంధ్రప్రదేశ్ లో నెరవేరుతుందా? అన్నది ఇప్పుడు సందేహంగా మారింది. కులాల ప్రస్తావన చేయకుండానే రాజకీయాలు చేస్తానని పవన్ కల్యాణ్ చెప్పడం ఆచరణలో సాధ్యమేనా? అన్న చర్చ జరుగుతుంది. ఎందుకంటే ఆంధ్రప్రదేశ్ అంటే కులాలతో ముడిపడి ఉన్న రాజకీయం. గత కొన్ని దశాబ్దాలుగా కులాల మధ్యనే రాజకీయం నడుస్తుంది. ఇప్పుడు పవన్ కల్యాణ్ కుల జాడ్యాన్ని కూకటి వేళ్లతో పీకివేయాలని ప్రయత్నించడం సాహసోపేతమైన చర్యగానే చూడాలి. ఆంధ్రప్రదేశ్ లో ఏ రాజకీయ పార్టీ అయినా కులం పునాదుల మీద నడవాల్సిందే. కొన్ని ఏళ్లుగా అన్ని పార్టీలూ అదే కోవలో నడుస్తున్నాయి కానీ ఇటీవల పవన్ కల్యాణ్ తాను కులం ప్రస్తావన లేకుండానే రాజకీయాలు చేస్తానని చెప్పడం ఒకింత ఆశ్చర్యకరమే. కులాలు పేరు చెప్పి తాను ఓట్లు అడగనని కూడా పవన్ కల్యాణ్ అనడం వచ్చే ఎన్నికల ప్రచారం వరకూ ఆగాల్సిందే. ఎందుకంటే గత ఎన్నికల్లోనూ పవన్ కల్యాణ్ కులం ప్రస్తావన తెస్తూ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు ట్రోల్ చేస్తున్నారు. కానీ వచ్చే ఎన్నికల్లోనూ కాపు సామాజికవర్గం అండ పవన్ కల్యాణ్ కు అసవరం ఉంటుంది. అప్పుడు ఏం చేస్తారన్నది జనసైనికుల్లోనూ చర్చ మొదలయింది. అయితే పవన్ కల్యాణ్ కు సినిమాల పరంగా కులాలకు, మతాలకు అతీతంగా అభిమానులు ఉన్నారనడంలో ఎలాంటి సందేహం లేదు. కానీ రాజకీయాలకు వచ్చే సరికి వేరుగా ఉంటుంది. ఆంధ్రప్రదేశ్ లో 27 శాతం ఓటు బ్యాంకున్న కాపు సామాజికవర్గాన్ని తెలివైన ఏ రాజకీయ నాయకుడు దూరం చేసుకోరు. పవన్ కల్యాణ్ కూడా అదే విశ్వాసంతో ఉన్నట్లు కనిపిస్తుంది. ఎన్నికల సమయానికి తనను వదిలి వెళ్లరన్న ధీమాలో ఆయన ఉన్నారు. కేవలం కాపు సామాజికవర్గం ఓట్లతోనే ఎవరూ గెలవలేరన్న పవన్ కల్యాణ్ మాటల్లోనూ నిజం లేకపోలేదు. అందుకే ముందుగా మిగిలిన సామాజికవర్గ ఓటర్లను దగ్గరకు తీసుకోవడం ప్రథమ లక్ష్యంగా పవన్ కల్యాణ్ పెట్టుకున్నట్లు కనపడుతుంది. చివరకు కాపులు తనను వీడి పోరన్న నమ్మకమే పవన్ ను నోట ఆ మాట పలకిస్తుందంటున్నారు. మరి ఎన్నికల నాటికి పవన్ మాట తీరు ఎలా మారుతుందన్నది చూడాలి. మీరు జనసేన కార్యకర్తా.. నేతగా ఎదగాలనుకుంటున్నారా? ఇంకెందుకు ఆలస్యం. అప్లికేషన్ సమర్పించండి అంటోంది ఆ పార్టీ అధిష్టానం. పైస్థాయిలో ఉండే లీడర్లు.. కిందిస్థాయి నేతలను నియమించడం, అన్ని పార్టీల్లో ఆనవాయితీగా వస్తోంది. అయితే జనసేన కార్యకర్తల నుంచే నేతలు పుట్టుకురావాలనే ఆలోచనకు, ఆ పార్టీ అధినేత పవన్ కల్యాణ్..

ఓ ఆకారం ఇచ్చారు. దీంతో కార్యకర్తలను మాత్రమే కాదు.. పార్టీ కోసం నాయకులను తయారుచేసే ఫ్యాక్టరీగా జనసేన మారుతోంది. దీనిలో భాగంగా క్షేత్రస్థాయిలో అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. అసెంబ్లీ, పార్లమెంట్, మండల, గ్రామస్థాయిలో నేతలుగా ఎదగాలనే ఆసక్తి, రాజకీయ శక్తి ఉన్న జనసైనికులు, వీర మహిళలను ప్రోత్సహిస్తోంది. అభ్యర్థుల నుంచి ఐదు రోజుల పాటు అప్లికేషన్లు తీసుకుంటారు. దీనికోసం క్షేత్రస్థాయిలో 32మందితో పరిశీలన కమిటీ ఏర్పాటుచేశారు. అప్లికేషన్ తీసుకున్నాక, కార్యకర్తలు ఏ ఉద్దేశంతో వస్తున్నారు.. ఎలా పనిచేస్తారు.. వాళ్ల నాయకత్వ లక్షణాలపై స్క్రూటినీ చేస్తారు. దీనికోసం మంగళగిరి జనసేన ప్రధాన కార్యాలయంలో మూడు రకాల డెస్కులు ఏర్పాటుచేశారు. అక్కడ మూడు రకాల అప్లికేషన్లు ఇస్తారు. ఎవరు ఏ కేటగిరీ కింద అప్లయ్ చేయాలనుకుంటే, ఆ అప్లికేషన్ తీసుకోవచ్చు. పార్లమెంట్ స్థాయి నాయకులు, అసెంబ్లీ స్థాయి నాయకులు, మండల, గ్రామస్థాయి?ఇలా రకరకాల స్థాయిల్లో నాయకులను నియమించుకునేందుకు, పార్టీ శ్రేణుల్లో ఆసక్తి ఉన్నవారి నుంచి అప్లికేషన్లు స్వీకరిస్తామన్నారు మంత్రి కందుల దుర్గేష్. క్షేత్రస్థాయిలో నాయకులను నియమించడంలో, పవన్ కల్యాణ్ నిర్ణయమే ఫైనల్ అని మంత్రి తేల్చిచెప్పారు. కార్యకర్తలే నేతలుగా ఎదిగితే? క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతం అవుతుందనే ఆలోచనతో జనసేన ఈ కార్యాచరణ చేపట్టింది.


# స్థానిక సంస్థల ఎన్నికలపై మీనమేషాలు

విజయవాడ, జూలై 1 ఆంధ్రప్రదేశ్‌లో సార్వత్రిక ఎన్నికల జైత్రయాత్ర తర్వాత అధికారంలోకి వచ్చిన ఎన్డీయే కూటమి ప్రభుత్వానికి రాజకీయంగా ప్రస్తుతం ఎలాంటి అడ్డంకులు లేవు. గ్రామాలు, మున్సిపాలిటీల్లో కూటమికి అనుకూల గాలి స్పష్టంగా వీస్తోంది. ఇప్పటికే రాష్ట్రంలోని మెజారిటీ పంచాయతీలు, జడ్పీటీసీ, ఎంపీటీసీలతో పాటు మున్సిపల్ సంస్థల పదవీ కాలం ముగిసిపోయి, స్థానిక సంస్థలన్నీ ప్రత్యేకాధికారుల పాలనలోకి వెళ్లాయి. సాధారణంగా ఇలాంటి క్లీన్ పొలిటికల్ అట్మాస్ఫియర్ ఉన్నప్పుడు ఏ అధికార పార్టీ అయినా తక్షణమే స్థానిక ఎన్నికలు జరిపి కింది స్థాయి వరకు అధికారాన్ని హస్తగతం చేసుకోవాలని చూస్తుంది. కానీ, ఏపీలో మాత్రం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ విషయంలో వ్యూహాత్మక మౌనాన్ని ప్రదర్శిస్తున్నారు. ఎప్పుడు అంతర్గత సమీక్షలు జరిగినా మరో రెండు, మూడు నెలల్లో స్థానిక ఎన్నికలు అని చెబుతారు కానీ.. అడుగు ముందుకు పడటం లేదు. వేసవి సెలవుల కాలంలోనే పంచాయతీ, పురపాలక ఎన్నికలను పూర్తి చేసి ఉంటే అడ్మినిస్ట్రేటివ్ పరంగా ఎంతో అనుకూలంగా ఉండేది. అయినప్పటికీ ప్రభుత్వం ముందడుగు వేయకపోవడం వెనుక ప్రధాన కారణం వైసీపీ లోకల్ క్యాడర్ ను మరింత అలసిపోయేలా చేయడమేనని అనుకుంటున్నారు. మరికొన్నాళ్ల పాటు ప్రత్యేకాధికారుల పాలన కొనసాగిస్తూ, గత ప్రభుత్వ అవినీతిపై విచారణలు జరిపి, లీగల్‌గా వారిని కట్టడి చేయడం ద్వారా.. వైసీపీకి కనీసం పోటీ చేసే ఓపిక లేకుండా చేసే ప్లాన్ ఉందన్న అభిప్రాయం వినిపిస్?తంది. మరోవైపు, స్థానిక ఎన్నికల జాప్యం వెనుక కూటమి అంతర్గత సమీకరణాల లెక్కలు కూడా ఉన్నాయి. సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యే, ఎంపీ సీట్ల పంపకం పైస్థాయిలో సజావుగా సాగిపోయింది కానీ, గ్రామ స్థాయికి వచ్చేసరికి టీడీపీ, జనసేన శ్రేణుల మధ్య టికెట్ల కోసం తీవ్ర పోటీ నెలకొంది. ప్రతి ఊరిలోనూ ప్రెసిడెంట్ సీటు కోసం, ప్రతి డివిజన్‌లోనూ కార్పొరేటర్ సీటు కోసం ఇరు పార్టీల స్థానిక నేతలు పట్టుబడుతున్నారు. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఈ ఎన్నికలు పెడితే తమ్ముళ్ల మధ్య కొత్త పంచాయతీలు మొదలై కూటమి సఖ్యత దెబ్బతినే ప్రమాదం ఉంది. అందుకే, నామినేటెడ్ పదవుల భర్తీ ప్రక్రియను ముగించి, కీలక నేతలకు వివిధ కార్పొరేషన్లలో సర్దుబాటు చేసిన తర్వాత.. నియోజకవర్గాల వారీగా పూర్తి సమన్వయం కుదిరినప్పుడే స్థానిక సంస్థల బరిలోకి దిగాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, చంద్రబాబు ఒక అండర్‌స్టాండింగ్‌కు వచ్చినట్లు సమాచారం. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, సూపర్ సిక్స్ హామీల అమలు కూడా ఈ

నిర్ణయాన్ని ప్రభావితం చేస్తున్నాయి. ప్రస్తుతానికి ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలు, అమరావతి, పోలవరం ప్రాజెక్టుల పునరుద్ధరణపైనే పూర్తి నిధులు, శ్రద్ధ పెడుతోంది. స్థానిక ఎన్నికలు వస్తే ప్రభుత్వ యంత్రాంగం అంతా మళ్లీ కోడ్ పరిధిలోకి వెళ్లిపోతుంది, పరిపాలన స్తంభిస్తుంది. అలా కాకుండా, మొదట ప్రభుత్వ గ్యారంటీల అమలు ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లి, ప్రజల్లో పూర్తి స్థాయి నమ్మకం సంపాదించిన తర్వాత.. ఆ ఊపులోనే స్థానిక ఎన్నికలను ఏకపక్షంగా స్వీప్ చేయాలనేది చంద్రబాబు అసలు వ్యూహం చంద్రబాబు నాయుడు ఎలాంటి తొందరపాటు నిర్ణయాలు తీసుకోకుండా, శత్రువు పూర్తిగా బలహీనపడే వరకు, తన కూటమి శ్రేణులు పూర్తి సమన్వయానికి వచ్చే వరకు ఓపికగా వేచి చూస్తున్నారు. బడ్జెట్ ఆమోదం, నామినేటెడ్ పదవుల ప్రక్రియ ముగిసిన తర్వాత.. బహుశా ఈ ఏడాది ఆఖర్లో లేదా వచ్చే ఏడాది ప్రారంభంలోనే స్థానిక సమరానికి శంఖారావం పూరించే అవకాశాలు కనిపిస్తున్నాయి. అంతవరకు ప్రత్యేకాధికారుల ద్వారానే గ్రామాలు, నగరాల్లో కూటమి మార్క్ పాలనను జనానికి రుచి చూపించాలనేదే ప్రభుత్వ ప్రస్తుత రోడ్ మ్యాప్ అనుకోవచ్చు.

# సునీల్ కు షాకిచ్చిన భార్య

అమరావతి, జూలై 1 ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు కస్టోడియల్ టార్చర్ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఐపీఎస్ అధికారి సునీల్ కుమార్.. మంగళవారం(జూన్ 30) రిటైర్మెంట్ కానున్నారు. గతంలో ఆయన సీఐడీ చీఫ్‌గా పనిచేశారు. ఆ సమయంలో రఘు రామను లక్ష్యంగా చేసుకున్నారన్న వాదన ఉంది. వైసీపీ నేతలకు సహకరించి ఆయనను వేధించారని కేసు కూడా నమోదైంది. ఇదిలావుంటే, కూటమి సర్కారు వచ్చిన త ర్వాత.. ఆయనను సస్పెండ్ చేశారు. గతంలో అగ్నిమాపక శాఖ డీజీగా ఉన్న సమయంలో ఉన్నతాధికారులకు చెప్పకుండానే విదేశాలకు వెళ్లారన్నది ఆయనపై ఉన్న మరో ఆరోపణ. ప్రస్తుతం ఈ విషయంపైనే ప్రభుత్వం విచారణ చేస్తోంది. కోర్టులో ఈ కేసు పెండింగులో ఉంది. ఇంతలోనే సునీల్ కుమార్ రిటైరయ్యారు. అయితే.. ఆయనకు ఎలాంటి రిటైర్మెంట్ బెనిఫిట్స్ నిలుపుదల చేయరాదని, రిటైర్మెంట్ విషయంలో కేసులను చూపించి ఇబ్బందులు కలిగించరాదని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు ఉత్తర్వులు కూడా జారీ చేసింది. అయితే.. అసలు సమస్య ఐపీఎస్ సునీల్ కుమార్ సతీమణి నుంచే ఎదురైంది. రిటైర్మెంట్ బెనిఫిట్స్ కింద దక్కే సుమారు కోటి రూపాయలకు పైగా సొమ్మును నిలుపుదల చేయాలంటూ ఆమె ప్రభుత్వానికి విన్నించారు. ఈ మేరకు సునీల్ సతీమణి అరుణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి లేఖ రాశారు. తన భర్తతో తనకు కుటుంబ పరమైన వివాదాలు ఉన్నాయని.. 2017లోనే తాను కోర్టును ఆశ్రయించి గృహ హింస చట్టం కింద కేసు పెట్టానని పేర్కొన్నారు. ఈ కేసులో పెండింగులో ఉన్న నేపథ్యంలో బెనిఫిట్స్‌ను నిలుపుదల చేయాలని కోరారు. ఒకవేళ ఇప్పుడే ఆ సొమ్మును ఆయనకు ఇచ్చేస్తే భవిష్యత్తులో తనకు ఇబ్బంది ఏర్పడుతుందని.. ఆ సొమ్మును ఇతరుల ఖాతాలకు మళ్లించే ప్రమాదం ఉందని అరుణ పేర్కొన్నారు. తన జీవించే హక్కును దృష్టిలో పెట్టుకొని.. సునీల్‌కుమార్ రిటైర్మెంటు బెనిఫిట్స్‌ను నిలుపుదల చేయాలని ఆమె కోరారు. ఈ లేఖను పరిగణనలోకి తీసుకున్న ప్రభుత్వం బెనిఫిట్స్‌ను నిలుపుదల చేస్తూ.. సోమవారం మరో ఉత్తర్వు జారీ చేసింది. దీంతో సునీల్‌కు సొమ్ము విడుదల వ్యవహారం సంకటంగా మారింది. అయితే.. ఇలాంటి సందర్భాల్లో ప్రభుత్వాలు జోక్యం చేసుకునే అవకాశాలు చాలా తక్కువ. గతంలో సుప్రీంకోర్టు కూడా ఉద్యోగి జీత భత్యాలు సహా.. రిటైర్మెంట్ బెనిఫిట్స్‌పై ఆ ఉద్యోగికి మాత్రమే హక్కు ఉంటుందని.. స్పష్టం చేసింది. ఈ నిధులను ఆపేందుకు లేదా వేరే వారికి బదిలీ చేసేందుకు సంపూర్ణ హక్కు ఉద్యోగికి మాత్రమే ఉంటుందని స్పష్టం చేసింది. దరిమిలా.. ఇప్పుడు సర్కారు ఏం చేస్తుందన్నది చూడాలి. గత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో సీఐడీ చీఫ్‌గా పనిచేసిన సునీల్ కుమార్.. అప్పట్లో ప్రతిపక్ష నేతలను, విమర్శకులను తీవ్రంగా టార్గెట్ చేశారనే ఆరోపణలు ఉన్నాయి. ముఖ్యంగా ప్రస్తుత అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజును నాటి కస్టడీలో భౌతికంగా హింసించిన కేసులో సునీల్ కుమార్ ప్రధాన నిందితుడిగా ఉన్నారు. ఈ కేసులో ఆయన ఇప్పటికే గుంటూరు సీసీఎస్ పోలీసుల ముందు విచారణకు కూడా హాజరయ్యారు. ఒకవేళ ఆయన ఏదైనా రాజకీయ పార్టీలో చేరి మైక్ పట్టుకుందామని భావించినా.. ఈ కస్టోడియల్ టార్చర్ కేసుతో పాటు అగ్రిగోల్డ్ బాధితుల రిలీఫ్ ఫండ్స్ దుర్వినియోగానికి సంబంధించి



అవినీతి నిరోధక శాఖ జరుపుతున్న అధికారిక విచారణలు ఆయనకు నిరంతరం చట్టపరమైన చిక్కులను తెచ్చిపెట్టడం ఖాయంగా కనిపిస్తోంది. సునీల్ కుమార్ రాజకీయ భవిష్యత్తుకు కేవలం ప్రభుత్వ పరమైన కేసులే కాకుండా.. క్షేత్రస్థాయిలో సొంత సామాజికవర్గ సీనియర్ లీడర్ల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. దళిత అజెండాతో ఆయన నడుపుతున్న అంబేడ్కర్ ఇండియా మిషన్ అనే సంస్థ వెనుక ఉన్న అసలు రహస్యాలను దళిత నేతలే బట్టబయలు చేస్తున్నారు. ముఖ్యంగా ఉమ్మడి గోదావరి జిల్లాల సీనియర్ దళిత నేత, మాజీ ఎంపీ జీవీ హర్షకుమార్ కుమారులు గత కొన్ని వారాలుగా సోషల్ మీడియా వేదికగా సునీల్ కుమార్‌కు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పొలిటికల్ వార్ నడుపుతున్నారు. ఒక ఐపీఎస్ అధికారిగా ఉంటూ సునీల్ కుమార్ నడిపిన మత సంస్థల వివరాలు, దానికి విదేశాల నుండి వచ్చినట్లు చెప్తున్న నిధులు, భారీ ఆర్థిక లావాదేవీలు, యన కూడబెట్టిన బినామీ ఆస్తుల లెక్కలను ఆధారాలతో సహా పబ్లిక్ డొమైన్‌లోకి తీసుకువచ్చారు. దళితుల సంక్షేమం పేరిట సునీల్ కుమార్ తన సొంత సామ్రాజ్యాన్ని ఏ విధంగా నిర్మించుకున్నారనే అంశంపై హర్షకుమార్ వర్గం చేసిన దాడులు ఆయన సామాజిక క్రెడిబిలిటీని తీవ్రంగా దెబ్బతీశాయి. ఇప్పటివరకు ఐపీఎస్ హోదా, సర్వీస్ రూల్స్ అడ్డం పెట్టుకుని తనపై వచ్చే ఆరోపణలను సాంకేతికంగా ఎదుర్కొన్న సునీల్ కుమార్‌కు.. ఇకపై అలాంటి రక్షణ కవచాలేవీ ఉండవు. సాధారణ పౌరుడిగా మారిన తరుణంలో.. ప్రభుత్వం ఆయన ఆర్థిక మూలాలను, ట్రస్టుల వెనుక ఉన్న విదేశీ ఫండింగ్ నెట్‌వర్క్‌ను లోతుగా తవ్వేందుకు సిద్ధమవుతోంది. ఈ లెక్కలన్నీ పూర్తిగా బయటకు తీసి ప్రజల ముందు పెడితే.. పీవీ సునీల్ కుమార్‌కు సామాజికంగా గౌరవం ఇవ్వాలో, ఆయనను నాయకుడిగా అంగీకరించాలో లేదో ప్రజలే స్వయంగా తేల్చుకుంటారు. ఖాకీ చొక్కా విడిచాక సింహంలా రాజకీయాల్లోకి వద్దామనుకున్న మాజీ ఐపీఎస్ అధికారి.. ఇప్పుడు చుట్టుముట్టిన లీగల్ కేసులు, ఆస్తుల వివాదాల చక్రబంధం నుండి ఎలా బయటపడతారనేది చేతుల్లోనే ఉంది.

# భారీగా తగ్గిన పోర్టుల పరిధి

నెల్లూరు, జూలై 1, ఆంధ్రప్రదేశ్ తీరప్రాంతంలో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న రామాయపట్నం, మచిలీపట్నం ఓడరేవుల నోటిఫైడ్ పరిధిని ప్రభుత్వం భారీగా తగ్గించింది. గత ప్రభుత్వం ఈ పోర్టుల పరిధిని అత్యధిక కిలోమీటర్ల మేర విస్తరిస్తూ ఇచ్చిన నోటిఫికేషన్లను సవరిస్తూ కూటమి ప్రభుత్వం తాజా ఉత్తర్వులు ఇచ్చింది. కొత్త నిబంధనల ప్రకారం రెండు పోర్టుల పరిధిని చెరి 15 కిలోమీటర్లకు పరిమితం చేశారు. గతంలో రామాయపట్నం నాన్-మేజర్ పోర్టు పరిధిని సముద్ర తీరం వెంబడి ఏకంగా 51 కిలోమీటర్ల మేర విస్తరిస్తూ నోటిఫికేషన్ జారీ చేశారు. అయితే ఇంత పెద్ద పరిధి అవసరం లేదని భావించిన ప్రస్తుత ప్రభుత్వం, దానిని కేవలం 15 కిలోమీటర్లకు కుదిస్తూ నిర్ణయం తీసుకుంది. ఇదే విధంగా కృష్ణా జిల్లాలోని మచిలీపట్నం పోర్టు పరిధిని కూడా గతంలో సముద్ర తీరం వెంబడి 64 కిలోమీటర్ల మేర నోటిఫై చేశారు. తాజా ఉత్తర్వుల ప్రకారం ఈ విస్తీర్ణాన్ని కూడా భారీగా తగ్గించి, కేవలం 15 కిలోమీటర్లకే పరిమితం చేశారు. పరిధి తగ్గించడానికి గల ప్రధాన కారణాలు ఒకసారి చూస్తే.. పోర్టుల పరిధి 50 నుండి 64 కిలోమీటర్ల మేర ఉండటం వల్ల ఆయా తీర ప్రాంతాల్లో స్థానిక మత్స్యకారులు వేటాడటానికి, బోట్లు నిలుపుకోవడానికి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. వారి జీవనోపాధి దెబ్బతినకుండా ఉండేందుకే ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.

# రాజధాని పనులు..ఎవరి ట్రాప్ లో ఎవరు



అమరావతి, జూలై 1 ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో రాజధాని అమరావతి చాప్టర్ ఎప్పుడూ అత్యంత సున్నితమైన, ఉద్వేగభరితమైన అంశం. సార్వత్రిక ఎన్నికల్లో చారిత్రాత్మక పరాజయం తర్వాత కూడా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఈ విషయంలో తీసుకుంటున్న కొన్ని నిర్ణయాలు, చేస్తున్న పర్యటనలు ఆ పార్టీకి మేలు చేయడం పక్కన పెడితే.. ప్రజల్లోకి తీవ్రమైన చర్చకు కారణం అవుతున్నాయి. తాజాగా అమరావతి పరిధిలో వైసీపీ నేతలు చేపట్టిన పర్యటన తీవ్ర ఉద్రిక్తతలకు దారితీయడం, దానిని అడ్డం పెట్టుకుని అధికార తెలుగుదేశం పార్టీ కూటమి తీవ్రస్థాయిలో ఎదురుదాడికి దిగడం ఏపీ రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. రాజధాని విషయంలో వైసీపీ ఏం చేసినా అది ఆ పార్టీకే సెల్ఫ్ గోల్ లా మారుతోందన్న అభిప్రాయం రాజకీయవర్గాల్లో వ్యక్తమవుతోంది. అమరావతి రాజధానికి భూములు ఇవ్వడానికి ఇష్టపడని అతికొద్ది మంది వ్యక్తులను, తమ పార్టీ సానుభూతిపరులను తెరపైకి తెచ్చి వైసీపీ సరికొత్త రాజకీయ నాటకానికి తెరలేపిందని టీడీపీ ఆరోపిస్తోంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అమరావతిలో పనులు శరవేగంగా పుంజుకుంటున్న తరుణంలో.. ఎలాగైనా ఈ పనులను అడ్డుకోవాలని, ఇక్కడ మళ్లీ వివాదాలు రాజేయాలనే కుట్రతోనే వైసీపీ నేతలు ఈ పర్యటనలు పెట్టుకున్నారని టీడీపీ నేతలు అంటున్నామని. తాము అధికారంలో ఉంటే మావిగన్ అంటామని, విపక్షంలో ఉంటే మళ్లీ అమరావతి ఆపేస్తామని మాట్లాడే నేతలు ఇక్కడికి వస్తే.. సహజంగానే రైతులు, ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వస్తుందని కూటమి శ్రేణులు వాదిస్తున్నాయి. వైసీపీ నేతల పర్యటనలో స్థానిక రైతులు కాకుండా.. గతంలో మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంపై భౌతిక దాడులకు పాల్పడిన నిందితులు, పలువురు పేరుమోసిన రౌడీషీటర్లు ఉండటం ఆ పార్టీని మరింతగా డిఫెన్స్‌లో పడేసింది. శాంతిభద్రతల సమస్యను సృష్టించడానికే రౌడీ మూకలతో రాజధాని గ్రామాల్లోకి వచ్చారనే విమర్శలకు వైసీపీ బలమైన కౌంటర్ ఇచ్చుకోలేకపోయింది. ఈ మొత్తం ఎపిసోడ్‌లో వైసీపీ వ్యూహాత్మకంగా తీవ్రమైన పొరపాటు చేసింది. నిజంగానే అమరావతి పరిధిలో భూ నష్టపరిహారం లేదా ల్యాండ్ పూలింగ్ విషయంలో ఎవరికైనా అన్యాయం జరిగి ఉంటే, వారు న్యాయపోరాటం చేసుకోవడానికి లీగల్ సెల్ ద్వారా సహాయం చేయడం పూర్తిగా వేరు. కానీ, అలా కాకుండా వందలాది మంది అనుచరులతో, వివాదాస్పద వ్యక్తులతో రాజధాని ప్రాంతంలోకి ప్రవేశించి ఉద్రిక్త వాతావరణాన్ని సృష్టించడం ద్వారా.. రాజధాని అభివృద్ధికి తాము పూర్తిగా వ్యతిరేకమనే పాత ముద్రను వైసీపీ స్వయంగా మరింత బలోపేతం చేసుకున్నట్లయింది. ఇది చంద్రబాబు ప్రభుత్వానికి రాజకీయంగా ఒక అయాచిత అస్త్రాన్ని అందించింది. టీడీపీకి విమర్శలు గుప్పించడానికి మంచి అవకాశం దొరికింది. ఐదేళ్ల పాటు అమరావతిని శ్మశానం అని, 'భూ కుంభకోణం' అని అవహేళన చేసిన వైసీపీ.. ఇప్పుడు ఏ మొహం పెట్టుకుని ఇక్కడ తిరుగుతోందని మంత్రులు లోకేష్, నారాయణలు నిలదీస్తున్నారు. తాము అమరావతిని గ్లోబల్ సిటీగా మారుస్తుంటే.. వైసీపీ మళ్లీ విధ్వంసానికి ప్లాన్ చేస్తోందని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడంలో టీడీపీ విజయవంతమైంది. దీనివల్ల అమరావతి సెంటిమెంట్ ఉన్న కృష్ణా, గుంటూరు జిల్లాలతో పాటు ఆంధ్రప్రదేశ్‌లో వైసీపీపై మరింత వ్యతిరేకత పెరుగుతుందని టీడీపీ వర్గాలు అంచనా వేస్తున్నాయి. రాజధాని అమరావతి విషయంలో వైఎస్సార్సీపీ ఒక స్పష్టమైన, స్థిరమైన విధానానికి రావలసిన అవసరం ఉందని పొలిటికల్ ఎక్స్‌పర్ట్స్ అభిప్రాయపడుతున్నారు. ఒకవైపు మావిగన్, మూడు రాజధానుల ముసుగును వదలకుండా.. మరోవైపు అమరావతిలో హక్కుల పోరాటం అంటూ రెండు పడవల ప్రయాణం చేయడం వల్ల రాజకీయంగా ఎలాంటి మైలేజ్ రాదు. ప్రజల నాడిని పసిగట్టకుండా ఇలాంటి ఉద్రిక్త పర్యటనలు కొనసాగిస్తే, రాబోయే రోజుల్లో పార్టీ ఉనికి క్షేత్రస్థాయిలో మరింత ప్రశ్నార్థకంగా మారే అవకాశం ఉందని అంటున్నారు.

# జగన్ పాదయాత్రపై తర్జనభర్జనలు


కడప జూలై 1 ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో పాదయాత్రలకు ఎప్పుడూ ప్రత్యేక ప్రాధాన్యం ఉంటుంది. ప్రజలతో నేరుగా కలిసే అవకాశాన్ని కల్పించే ఈ విధానాన్ని గతంలో పలువురు నాయకులు విజయవంతంగా ఉపయోగించారు. ఇప్పుడు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మరోసారి పాదయాత్ర చేపట్టే అవకాశంపై రాజకీయ వర్గాల్లో చర్చ జోరుగా సాగుతోంది. అధికారాన్ని కోల్పోయిన తర్వాత పార్టీని మళ్లీ ప్రజలకు మరింత దగ్గర చేయాలనే ఆలోచనలో వైసీపీ ఉన్నట్లు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. గత ఎన్నికల ఫలితాల అనంతరం పార్టీ శ్రేణులను మరింత చురుకుగా మార్చాల్సిన అవసరం ఉందనే అభిప్రాయం వైసీపీలో వ్యక్తమవుతున్నట్లు సమాచారం. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకోవడం, పార్టీ కార్యకర్తల్లో ఉత్సాహం నింపడం, భవిష్యత్ ఎన్నికలకు బలమైన పునాది వేయడం వంటి లక్ష్యాలతో పాదయాత్రను ఒక రాజకీయ



సాధనంగా పరిశీలిస్తున్నారనే ప్రచారం కొనసాగుతోంది. జగన్ గతంలో నిర్వహించిన ప్రజా సంకల్ప యాత్ర రాష్ట్ర రాజకీయాల్లో కీలక మలుపు తీసుకొచ్చిందని పార్టీ

నాయకులు తరచూ గుర్తుచేస్తుంటారు. ఆ యాత్ర ద్వారా ప్రజలతో ప్రత్యక్ష సంబంధాలు పెంచుకోవడంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో పార్టీకి బలమైన మద్దతు లభించిందని వారు భావిస్తున్నారు. అదే అనుభవాన్ని మరోసారి ఉపయోగించుకోవచ్చా అనే అంశంపై అంతర్గతంగా చర్చ జరుగుతోందని రాజకీయ వర్గాలు అంటున్నాయి. ఇటీవల వివిధ జిల్లాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలతో నిర్వహిస్తున్న సమావేశాల్లో కూడా సంస్థాగత బలోపేతంపై ఎక్కువగా దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది. ప్రతి నియోజకవర్గంలో పార్టీ నిర్మాణాన్ని మరింత పటిష్టం చేయడం, స్థానిక సమస్యలపై స్పందించడం, ప్రజలతో నిరంతర సంబంధాలు కొనసాగించడం వంటి అంశాలకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు సమాచారం. అయితే పాదయాత్రపై ఇప్పటివరకు అధికారిక ప్రకటన మాత్రం వెలువడలేదు. పార్టీ నాయకత్వం నుంచి స్పష్టమైన నిర్ణయం వచ్చే వరకు ఇవన్నీ రాజకీయ చర్చలుగానే పరిగణించాల్సి ఉంటుంది.

# షుగర్ ఉన్నవారు అంజీర పండ్లు తినొచ్చా?



డయాబెటిస్ అనేది ప్రపంచవ్యాప్తంగా చాలా మందిని వేధిస్తున్న ఆరోగ్య సమస్య. రక్తంలో చక్కెర స్థాయిలు నియంత్రణలో లేకపోతే, కాలక్రమేణా కళ్ళు, గుండె, మూత్రపిండాలు వంటి ముఖ్యమైన అవయవాలు దెబ్బతినే అవకాశం ఉంది. ముఖ్యంగా అధిక చక్కెర వల్ల మూత్రపిండాలు దెబ్బతినే ప్రమాదం ఉంటుంది. దీనిని వైద్యులు డయాబెటిక్ నెఫ్రోపతి అని అంటారు. ఇది బయటకు కనిపించని సమస్య కాబట్టి, డయాబెటిస్ ఉన్నవారు తరచుగా అవసరమైన పరీక్షలు చేయించుకోవడం, సరైన జీవనశైలిని పాటించడం చాలా అవసరం.రోజుకు రెండు అంజీర పండ్లు..ఆరోగ్య నిపుణుల ప్రకారం.. అంజీర పండ్లు రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించడంలో సహాయపడతాయి. వీటిలో పొటాషియం ఎక్కువగా ఉంటుంది. అలాగే ఇందులో ఉండే క్లోరోజెనిక్ ఆమ్లం రక్తంలో చక్కెరను నియంత్రించడంలో ఉపయోగపడుతుంది. 2019లో వచ్చిన ఒక పరిశోధన ప్రకారం, రోజుకు రెండు అంజీర పండ్లు తినడం వల్ల షుగర్ లెవల్స్ నియంత్రణలో ఉంటాయి. అంతేకాదు.. గుండె జబ్బులు, క్యాన్సర్ వంటి సమస్యల నుంచి కూడా కొంత రక్షణ లభిస్తుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.ఆరోగ్య నిపుణుల ప్రకారం.. రోజుకు రెండు అంజీర పండ్లు తింటే చాలు. అంతకంటే ఎక్కువ తినడం మంచిది కాదు. డ్రై అంజీర అయితే నానబెట్టి తినాలి. రాత్రి పడుకునే ముందు రెండు అంజీర పండ్లను నీటిలో నానబెట్టాలి. ఉదయం ఖాళీ కడుపుతో తినాలి. వీలైతే బాదం, వాల్‌నట్‌లతో కలిసి తినొచ్చు. ఇది రక్తంలో చక్కెర నియంత్రణతో పాటు మొత్తం ఆరోగ్యానికి మేలు చేస్తుంది.అంజీర ప్రయోజనాలుమలబద్ధకం తగ్గుతుంది.బరువు తగ్గాలనుకునే వారికి ఇవి ఉపయోగపడతాయి. కానీ ఎక్కువగా తింటే బరువు పెరిగే అవకాశం ఉంది.రక్తపోటును తగ్గించడంలో సహాయపడతాయి. గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి.రోజూ అంజీర్ పండ్లు తినడం వల్ల హార్మోన్ల అసమతుల్యత కొంతవరకు తగ్గుతుంది. ముఖ్యంగా రుతు సమస్యలు ఉన్న మహిళలకు ఇవి ఉపయోగపడతాయని వైద్యులు చెబుతున్నారు.

# మోకాలి నొప్పితో బాధపడుతున్నారా? ఈ విషయాలు తెలుసుకోండి



ప్రారంభ దశలో వచ్చే మోకాలి నొప్పిని చాలామంది పట్టించుకోరు. కానీ అదే నొప్పి క్రమంగా పెరిగితే చివరకు మోకాలి మార్పిడి శస్త్ర చికిత్స అవసరం వచ్చే ప్రమాదం ఉంటుంది. అయితే సకాలంలో జాగ్రత్తలు తీసుకుని, కొన్ని అలవాట్లను మార్చుకుంటే దీనిని నివారించవచ్చని వైద్యులు చెబుతున్నారు. ఈ తప్పులు చేయకండి..మోకాళ్లపై ఎక్కువ ఒత్తిడి పడేలా భారీ బరువులు ఎత్తడంక్కువసేపు ఒకే భంగిమలో కూర్చోవడంనొప్పి ఉందని చెప్పి పూర్తిగా వ్యాయామం మానేయడండాక్టర్ సలహా లేకుండా ఒక్కసారిగా కఠినమైన ఎా్య య ా వ ా ల ం ప్రారంభించడంమోకాలి నొప్పిని చిన్న సమస్యగా భావించి నిర్లక్ష్యం చేయడంహైహీల్స్ లేదా సరికాని బూట్లు ధరించడంబరువు పెరిగినా ఆహారంపై నియంత్రణ లేకపోవడంఫిజియోథెరపీ అవసరమైనప్పటికీ దాన్ని పట్టించుకోకపోవడండాక్టర్ సూచన లేకుండా నొప్పి మందులు వాడటంఈ చిన్న తప్పులే తర్వాత పెద్ద సమస్యలకు దారి తీస్తాయి.ఈ లక్షణాలు తేలికగా తీసుకోకండి..పదే పదే మోకాలి నొప్పి రావడంనడవడానికి ఇబ్బందిమెట్లు ఎక్కేటప్పుడు లేదా దిగేటప్పుడు నొప్పి పెరగడంమోకాళ్లలో వాపు లేదా గట్టిదనంఉదయం లేవగానే మోకాళ్లు బిగుసుకుపోవడంకొంత దూరం నడిచిన తర్వాత నొప్పి ఎక్కువవడంవిశ్రాంతి తీసుకున్నా నొప్పి తగ్గకపోతే వెంటనే వైద్యుడిని సంప్రదించాలి.ఇవి తప్పకుండా గుర్తుంచుకోండి..మీ బరువును నియంత్రణలో ఉంచుకోండిరోజూ తేలికపాటి వ్యాయామం, స్ట్రెచింగ్ చేయండి సరైన మద్దతు ఉన్న బూట్లు ధరించండినొప్పి అనిపిస్తే ఆలస్యం చేయకుండా డాక్టర్‌ను సంప్రదించండిమోకాళ్లపై అవసరానికి మించి ఒత్తిడి పెట్టవద్దు డాక్టర్ సూచన మేరకు ఫిజియోథెరపీ చేయించుకోండి ప్రారంభ దశలో జాగ్రత్తలు తీసుకుంటే మోకాలి మార్పిడి అవసరం లేకుండా చాలా వరకు సమస్యను నియంత్రించవచ్చు.

# మీ పిల్లలు వయసుకు తగ్గట్టు బరువు పెరగడం లేదా? కారణాలు తెలుసుకోండి.!




మీ పిల్లు వయసుకు తగినట్టుగా బరువు పెరగడం లేదా? బలహీనంగా కనిపిస్తున్నారా? అయితే ఈ విషయం తప్పకుండా తెలుసుకోవాలి. పిల్లలు తక్కువ బరువుగా ఉండటమనేది వారి ఆరోగ్య సమస్యలకు కారణమవుతుంది. చాలామంది తల్లిదండ్రులు ఈ విషయంపై ఆందోళన పడుతుంటారు. పిల్లలు ఎందుకు బరువు పెరగడం లేదో తెలుసుకుని, సరైన జాగ్రత్తలు తీసుకుంటే వారి ఆరోగ్యం మెరుగుపడుతుంది.పిల్లలు బరువు పెరగకపోవడానికి అనేక కారణాలు ఉండొచ్చు. తక్కువ కేలరీల ఆహారం తీసుకోవడం, పోషక లోపాలు, ఐరన్ లోపం, సరైన ఆహార అలవాట్లు లేకపోవడం, తల్లిపాలు సరిగా అందకపోవడం వంటి కారణాలు ప్రధానమైనవి. ఇవన్నీ పిల్లల పెరుగుదలపై ప్రభావం చూపుతాయి. అందుకే తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి.బలవంతంగా తినిపించకండి..పిల్లల బరువు తక్కువగా ఉందని భావించి కొందరు తల్లిదండ్రులు వారికి బలవంతంగా తినిపిస్తుంటారు. అయితే ఆరోగ్య నిపుణుల ప్రకారం.. ఇది సరైన పద్ధతి కాదు. ఇలా చేయడం వల్ల పిల్లలకు ఆహారం మీద ఆసక్తి తగ్గుతుంది. బలవంతంగా తినిపించడం వల్ల పిల్లలు మరింత మొండిగా మారి తక్కువగా తినే అవకాశముంది. అందుకే పిల్లలకు బలవంతంగా కాకుండా.. రోజుకు అల్పాహారం, భోజనం, రాత్రి భోజనం, మధ్యలో స్నాక్స్ ఇలా ఒక పద్ధతి ప్రకారం ఇవ్వాలి. ఇది పిల్లల ఆరోగ్యకరమైన పెరుగుదలకు సాయపడుతుంది.టీవీ చూడకుండా ఉండాలి..చాలా మంది పిల్లలు భోజనం చేస్తూ టీవీ లేదా మొబైల్ చూస్తుంటారు. భోజనం సమయంలో టీవీ చూడటం వల్ల పిల్లలు ఏమి తింటున్నారో దానిపై దృష్టి పెట్టలేరు. ఇది వారి ఆహార అలవాట్లు, మానసిక ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తుంది.

తల్లిదండ్రులు భోజన సమయంలో టీవీని ఆపివేయాలి. మొబైల్ ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు వంటి గాడ్జెట్లను పిల్లలకు దూరంగా ఉంచాలి. బదులుగా పిల్లలతో కలిసి కూర్చుని భోజనం చేయడం, ఆహారం గురించి మాట్లాడటం మంచిది. ఆహారం రంగు, రుచి, వాసన బాగుండేలా చూసుకుంటే పిల్లలకు తినాలనే ఆసక్తి పెరుగుతుంది.ఈ జాగ్రత్తలు తీసుకోండి..పిల్లలు బరువు పెరగాలంటే సరైన కేలరీలు తప్పనిసరి. అయితే కేకులు, స్వీట్లు, బర్గర్లు, పిజ్జా వంటి జంక్ ఫుడ్ ఇవ్వకూడదు. నిపుణుల ప్రకారం.. పిల్లల ఆహారంలో కండెన్స్‌డ్ మిల్క్, క్రీమ్, పెరుగు, నెయ్యి వంటి పోషకాహారాలు ఉండాలి. అలాగే విటమిన్లు, ఖనిజాలు ఎక్కువగా ఉండే పండ్లు, కూరగాయలు కూడా ఇవ్వాలి. ఏ వయసు పిల్లలు ఎంత బరువు ఉండాలనే వివరాలు తెలుసుకోవడానికి డాక్టర్‌ను సంప్రదించాలి.

# ఈ చర్మ లక్షణాలను అస్సలు నిర్లక్ష్యం చేయకండి..




డయాబెటిస్ అనేది రక్తంలో చక్కెర స్థాయిలు నియంత్రణలో లేకపోవడం వల్ల వచ్చే సమస్య. ఇది శరీరంలోని అనేక భాగాలపై ప్రభావం చూపుతుంది. అందులో చర్మం కూడా ఒకటి. రక్తంలో చక్కెర స్థాయి దీర్ఘకాలం పాటు ఎక్కువగా ఉంటే, శరీరంలో రక్త ప్రసరణపై ప్రభావం పడుతుంది. అలాగే చర్మంలో ఉండాల్సిన తేమ శాతం తగ్గిపోతుంది. దీని వల్ల చర్మం తన సహజ రక్షణ శక్తిని కోల్పోయి, అనేక చర్మ సమస్యలు మొదలవుతాయి. చాలామంది ఈ లక్షణాలను సాధారణ సమస్యలుగా భావించి పట్టించుకోరు. కానీ ఇవి మధుమేహానికి ముందస్తు హెచ్చరికలుగా ఉండొచ్చు. అందుకే వీటిని గుర్తించడం చాలా అవసరం.చర్మంలో కనిపించే మార్పులు మధుమేహానికి సంకేతాలా?మధుమేహం ఉన్నవారిలో చర్మంలో కొన్ని స్పష్టమైన మార్పులు కనిపిస్తాయి.చర్మం ఎక్కువగా పొడిబారడంతరచూ దురద లేదా మంటలు రావడంమెడ చుట్టూ నల్లటి మచ్చలు రావడంచిన్న గాయాలు మానడానికి ఎక్కువ సమయం పడటంతరచూ ఫంగల్ లేదా బ్యాక్టీరియా ఇన్ఫెక్షన్లు రావడంపూతలు, మొటిమలు లేదా చర్మంపై ఎర్రగా మారడంఇలాంటి లక్షణాలు కనిపిస్తే శరీరంలో చక్కెర స్థాయిలు సరిగా లేవని అర్థం.ఈ సమస్యను ఎలా నివారించాలి?చర్మంలో ఇలాంటి మార్పులు కనిపిస్తే ముందుగా రక్తంలో చక్కెర స్థాయిని పరీక్షించుకోండి.మధుమేహాన్ని నియంత్రించేందుకు సమతుల్యమైన ఆహారం తీసుకోండి.క్రమం తప్పకుండా వ్యాయామం చేయండి.డాక్టర్ సూచించిన మందులను సరిగ్గా వాడండి.చర్మాన్ని శుభ్రంగా, తేమగా ఉంచుకోండి.ఎక్కువ రసాయనాలు ఉన్న సబ్బులు, క్రీములు వాడకండి.చర్మానికి అనుకూలమైన ఉత్పత్తులనే ఉపయోగించండి.గాయాలు లేదా ఇన్ఫెక్షన్లను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యుడిని సంప్రదించండి.

చర్మం ద్వారా శరీరం తనలో ఉన్న సమస్యలను ముందే తెలియజేస్తుంది.కాబట్టి చిన్న లక్షణాలను నిర్లక్ష్యం చేయకుండా జాగ్రత్తలు తీసుకోవడం చాలా ముఖ్యం.

# చేతులు, భుజాలలో నిరంతర నొప్పి ఏ వ్యాధి లక్షణం?

సాధారణంగా ఎక్కువసేపు మొబైల్ లేదా ల్యాప్‌టాప్ వాడటం, తప్పు భంగిమలో కూర్చోవడం, బరువులు ఎత్తడం, ఆకస్మికంగా ఎక్కువ శ్రమ చేయడం వల్ల చెయ్యి, భుజం నొప్పి రావచ్చు. కానీ ఈ నొప్పి తరచూ వస్తుంటే లేదా తగ్గకుండా ఉంటే అది జాగ్రత్త తీసుకోవాల్సిన విషయం. చాలా మంది ఈ నొప్పిని పట్టించుకోకుండా నొప్పి మందులు వేసుకుంటూ ఉంటారు. అలా చేయడం వల్ల అసలు కారణం బయటపడదు, సమస్య మరింత పెరిగే అవకాశం ఉంటుంది.ఆరోగ్య నిపుణుల ప్రకారం, ఈ నొప్పికి కొన్ని ప్రధాన కారణాలు ఉన్నాయి.సర్వైకల్ స్పాండిలైటిస్: మెడలోని నరాలపై ఒత్తిడి పడితే ఆ నొప్పి భుజాలు, చేతుల వరకు వ్యాపిస్తుంది.ఆర్థరైటిస్(కీళ్ల వాపు): కీళ్లలో వాపు, గట్టిదనం ఉండటం వల్ల నిరంతర నొప్పి వస్తుంది.ఫ్రోజన్ షోల్డర్: భుజం కదలిక తగ్గిపోవడం, తీవ్రమైన నొప్పి రావడం జరుగుతుంది.నరాల సమస్యలు: చేతులు, కాళ్లలో తిమ్మిర్లు, మంట, కండరాల బలహీనత, నొప్పి వంటి లక్షణాలు కనిపిస్తాయి.గుండె సమస్యలు: కొన్ని సందర్భాల్లో గుండెకు సంబంధించిన సమస్యలు ఎడమ చేయి, భుజంలో నొప్పిగా కనిపించవచ్చు. దీనిని అసలు తేలికగా తీసుకోకూడదు.చేతులు, భుజాల్లో నొప్పితో పాటు కనిపించే ఇతర లక్షణాలు:మెడ లేదా వెన్నులో గట్టిదనంచేతుల్లో తిమ్మిరి లేదా జలదరింపు బలహీనంగా అనిపించడంవాపు రావడంచేతిని లేదా భుజాన్ని కదిలించడంలో ఇబ్బందికొన్నిసార్లు తలనొప్పి, తల తిరగడం, అలసటనరాలకు సంబంధించిన సమస్యలుంటే వేళ్లలో జలదరింపు ఎక్కువగా ఉంటుంది. కీళ్ల వాపు సమస్యల్లో కీళ్లు ఎర్రగా, వెచ్చగా కూడా అనిపించవచ్చు.చెయ్యి లేదా భుజం నొప్పి కొన్ని రోజుల్లో తగ్గకపోతే, నొప్పి రోజురోజుకీ ఎక్కువవుతుంటే వైద్యుడిని సంప్రదించడం మంచిది. నొప్పితో పాటు తిమ్మిరి, బలహీనత, వాపు లేదా ఛాతీ నొప్పి ఉంటే ఇలాంటి పరిస్థితుల్లో వెంటనే వైద్యుడిని సంప్రదించాలి. పదే పదే నొప్పి మందులు వాడటం సరైన పరిష్కారం కాదు. సకాలంలో వైద్యులను సంప్రదించి అసలు కారణం తెలుసుకుని సరైన చికిత్స తీసుకోవాలి. తద్వారా పెద్ద సమస్యలు రాకుండా నివారించవచ్చు.



# ఎక్కువగా స్వీట్లు తింటున్నారా? శరీరంలో జరిగే మార్పులు ఇవే.!




కొంతమందికి తీపి పదార్థాలంటే చాలా ఇష్టం. రోజూ తినే ఆహారం కంటే ఎక్కువగా స్వీట్లే కావాలనిపిస్తుంది. ఇలా స్వీట్లు తినాలనే కోరిక క్రమంగా ఒక అలవాటుగా మారుతుంది. భోజనం తర్వాతైనా, మధ్యలో చిరుతిండిగా అయినా.. సమయం ఏమిటన్నది లేకుండా తీపి తినాలనిపిస్తుంది. మొదట ఇది చిన్న విషయంగా అనిపించినా, తరచూ ఇలా జరుగుతుంటే ఆలోచించాల్సిన విషయమే. అలసటగా ఉన్నప్పుడు లేదా ఒత్తిడిలో ఉన్నప్పుడు చాలామంది స్వీట్ల వైపు ఎక్కువగా ఆకర్షితులవుతారు. అయితే ఎక్కువగా తింటే శరీరంపై దుష్ప్రభావాలు పడతాయని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.స్వీట్లు తినాలనే కోరిక ఎందుకు వస్తుంది?ఆరోగ్య నిపుణుల ప్రకారం.. స్వీట్లు తినాలనే కోరిక కేవలం రుచికి సంబంధించినది మాత్రమే కాదు. మన రోజువారీ జీవనశైలి కూడా దీనికి కారణం. సరిగా భోజనం చేయకపోవడం, ఎక్కువసేపు ఆకలితో ఉండడం, ఎక్కువగా జంక్ ఫుడ్ తినడం వల్ల ఈ కోరిక పెరుగుతుంది. అలాగే ఒత్తిడి, నిద్రలేమి, మానసిక అలసట కూడా స్వీట్లపై ఆసక్తిని పెంచుతాయి. కొంతకాలానికి ఇది అలవాటుగా మారి, స్వీట్లు లేకుండా ఉండలేనట్టు అనిపించవచ్చు.తరచూ స్వీట్లు తింటే వచ్చే సమస్యలు..ఎక్కువగా స్వీట్లు తినడం వల్ల బరువు వేగంగా పెరిగే అవకాశం ఉంటుంది. ఊబకాయం వచ్చే ప్రమాదం ఉంది. రక్తంలో చక్కెర స్థాయిలు అదుపు తప్పి డయాబెటిస్ వచ్చే అవకాశం కూడా పెరుగుతుంది. దంత సమస్యలు, అలసట, బలహీనత వంటి సమస్యలూ రావచ్చు. కొందరిలో జీర్ణ సమస్యలు, చర్మ సమస్యలు కూడా కనిపిస్తాయి. ఈ అలవాటు ఎక్కువకాలం కొనసాగితే గుండె ఆరోగ్యంపైనా ప్రభావం పడుతుంది.ఈ కోరికను ఎలా తగ్గించుకోవాలి?స్వీట్లు తినాలనే కోరికను తగ్గించుకోవాలంటే సమతుల్యమైన ఆహారం తీసుకోవాలి. సమయానికి భోజనం, స్నాక్స్ తినాలి. ఎక్కువసేపు ఆకలితో ఉండకూడదు. రోజూ తగినంత నీరు తాగాలి, మంచిగా నిద్రపోవాలి. ఒత్తిడిని తగ్గించుకోవడానికి యోగా లేదా తేలికపాటి వ్యాయామం చేయవచ్చు.

# సో్పర్ట్స్ స్పాన్

## ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్: అగ్రస్థానంలో ఇషాన్ కిషన్




టీ20 ర్యాంకింగ్స్ జాబితాను తాజాగా ఐసీసీ విడుదల చేసింది. ఇందులో టీమిండియా స్టార్ వికెట్ కీపర్, బ్యాటర్ ఇషాన్ కిషన్ 876 రేటింగ్ పాయింట్లతో అగ్రస్థానానికి చేరుకున్నాడు. కొంతకాలంగా టాప్‌లో కొనసాగుతున్న విధ్వంసకర ప్లేయర్ అభిషేక్ శర్మ(869) రెండో స్థానానికి పడిపోయాడు. అయితే వీరిద్దరూ మధ్య ఏడు రేటింగ్ పాయింట్ల తేడానే ఉండటం గమనార్హం.టీ20 ప్రపంచ కప్ 2026లో ఇషాన్ కిషన్ అద్భుత ప్రదర్శన కనబర్చిన సంగతి తెలిసిందే. టోర్నీలో పాకిస్థాన్‌పై మ్యాచ్ విన్నింగ్ ఇన్నింగ్స్‌కు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు దక్కింది. అతడిని ప్రపంచ నంబర్ వన్ బ్యాటర్‌గా చేయడానికి ఆ ఇన్నింగ్స్ ప్రధాన కారణం. కాగా టీ20ల్లో ప్రపంచ నంబర్ వన్ బ్యాటర్‌గా నిలిచిన నాలుగో భారత ప్లేయర్‌గా ఇషాన్ కిషన్ చరిత్ర సృష్టించాడు. ఇంతకు ముందు విరాట్ కోహ్లీ, సూర్యకుమార్ యాదవ్, అభిషేక్ శర్మ ఈ ఘనత సాధించారు.

**ర్యాంకింగ్స్‌లో ఐర్లాండ్ ప్లేయర్లు..**

భారత్‌పై ఐర్లాండ్ చారిత్రక విజయం సాధించిన సంగతి తెలిసిందే. దీంతో ర్యాంకింగ్స్‌లో ఐర్లాండ్ ప్లేయర్లకు మంచి ఫలితం కనిపించింది. లార్కన్ టక్కర్ నాలుగు స్థానాలు ఎగబాకి 77వ స్థానానికి చేరుకోగా.. రాస్ అడైర్ ఆరు స్థానాలు మెరుగుపరుచుకుని 84వ స్థానంలో నిలిచాడు. బౌలింగ్ విభాగంలో ఐర్లాండ్ పేసర్ మాథ్యూ హంఫ్రీస్ రెండు మ్యాచ్‌ల్లో నాలుగు వికెట్లు తీసి కెరీర్ బెస్ట్ 25వ ర్యాంక్‌కు చేరుకున్నాడు. భారత ఆల్‌రౌండర్ శివమ్ దూబే మూడు స్థానాలు ఎగబాకి టీ20 ఆల్‌రౌండర్ల జాబితాలో ఏడో స్థానంలో నిలిచాడు. ఐర్లాండ్‌కు చెందిన గారెత్ డెలానీ, హ్యారీ టెక్టర్ వరుసగా 24, 38వ స్థానాలకు చేరుకున్నారు.




**టెస్టుల్లో ట్రావిస్ హెడ్‌కు అగ్రస్థానం**

ఐసీసీ టెస్టు బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో కూడా కీలక మార్పులు చోటు చేసుకుంది. ఆస్ట్రేలియా స్టార్ బ్యాటర్ ట్రావిస్ హెడ్ తొలిసారి ప్రపంచ నంబర్ వన్ టెస్టు బ్యాటర్‌గా అవతరించాడు. న్యూజిలాండ్‌తో ట్రెంట్ బ్రిడ్జ్ టెస్టులో ఇంగ్లండ్ బ్యాటర్లు హ్యారీ బ్రూక్, జో రూట్ ఆశించిన స్థాయిలో రాణించని సంగతి తెలిసిందే. దీంతో బ్రూక్ రెండు, రూట్ మూడో స్థానానికి పడిపోయారు. న్యూజిలాండ్ ప్లేయర్లు రచిన్ రవీంద్ర ఏడో స్థానానికి, డారిల్ మిచెల్ 11వ స్థానానికి, డెవాన్ కాన్వే 14 స్థానాలు ఎగబాకి సంయుక్తంగా 15వ స్థానానికి, టామ్ లాథమ్ సంయుక్తంగా 31వ స్థానానికి చేరుకున్నారు. టెస్టు బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో భారత స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా మళ్లీ ప్రపంచ నంబర్ వన్ బౌలర్‌గా అవతరించాడు. న్యూజిలాండ్ ఫాస్ట్ బౌలర్ మ్యాట్ హెన్రీని అధిగమించి అగ్రస్థానాన్ని సొంతం చేసుకున్నాడు.

## శ్రీశాంత్‌పై నిషేధం ఎత్తివేసిన కేరళ క్రికెట్ అసోసియేషన్




కేరళ క్రికెట్ అసోసియేషన్ ప్రతిష్ఠకు భంగం కలిగించేలా సోషల్ మీడియా వేదికగా ఆరోపణలు చేశారని టీమిండియా మాజీ క్రికెటర్ శ్రీశాంత్‌పై మూడేళ్ల నిషేధం పడిన సంగతి తెలిసిందే. తాజాగా ఆ నిషేధాన్ని కేసీఏ ఎత్తివేసింది. అతడు బహిరంగంగా క్షమాపణలు చెప్పడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. అయితే భవిష్యత్తులో ఇలాంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని శ్రీశాంత్‌ను హెచ్చరించింది.గతంలో కేసీఏ ప్రతిష్ఠకు భంగం కలిగించే శ్రీశాంత్ వ్యాఖ్యలు చేశాడు. దీంతో అతడిపై కేసీఏ మూడేళ్ల నిషేధం విధించింది. ఆ నిర్ణయాన్ని సవాలు చేస్తూ శ్రీశాంత్ తిరువనంతపురం మున్సిఫ్ కోర్టును ఆశ్రయించాడు. కానీ కోర్టు అతడి పిటిషన్‌ను కొట్టేసింది. ఆ తర్వాత శ్రీశాంత్ కేసీఏకు అధికారికంగా క్షమాపణ చెప్పాడు. తన వ్యాఖ్యలపై వివరణ ఇచ్చి విచారం వ్యక్తం చేశాడు. దీనిపై నేడు(బుధవారం) కేసీఏ ప్రత్యేక సర్వసభ్య సమావేశంలో చర్చించి.. అతడిపై నిషేధం ఎత్తివేయాలని నిర్ణయించారు. దీంతో కేరళ క్రికెట్ లీగ్ (కేసీఎల్) మూడో సీజన్‌లో ఏరీస్ కొల్లం సెయిలర్స్ ఫ్రాంచైజీ సహ యజమానిగా శ్రీశాంత్ కొనసాగేందుకు మార్గం సుగమమైంది.

## ఫిఫా ప్రపంచ కప్ సంబరాల్లో విషాదం.. ఇద్దరి మృతి



ఫిఫా ప్రపంచ కప్ 2026లో సహ ఆతిథ్య దేశం మెక్సికో రౌండ్ ఆఫ్ 16కి అర్హత సాధించింది. 2-0తేడాతో ఈక్వెడార్‌ను చిత్తు చేసింది. దాదాపు 40 ఏళ్ల తర్వాత ప్రపంచ కప్‌లో నాకౌట్ దశను దాటింది. దీంతో అభిమానులు భారీ ఎత్తున సంబరాలు చేసుకున్నారు. అయితే ఈ వేడుకలు విషాదంగా మారాయి. బుధవారం జరిగిన ఈ సంబరాల్లో ఊపిరాడక ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. ఈ విషయాన్ని మెక్సికో ప్రభుత్వం ధ్రువీకరించింది.మృతుల్లో 19 ఏళ్ల యువతి, 44 ఏళ్ల వ్యక్తి ఉన్నట్లు అక్కడి ఆరోగ్య శాఖ వెల్లడించింది. అభిమానులు భారీ ఎత్తున సంబరాల్లో పాల్గొనడంతో ఉద్రిక్తత నెలకొంది. ఒకరినొకరు నెట్టేసుకోవడంతో ఊపిరాడక ఆ ఇద్దరు మృతి చెందినట్లు అధికారులు పేర్కొన్నాడు. ఇదిలా ఉంటే, ఈ ఘటనలో మరో వ్యక్తి కూడా మృతిచెందినట్లు స్థానిక మీడియాలో కథనాలు వెలువడ్డాయి. కానీ ఈ విషయాన్ని అధికారులు ఇప్పటివరకు అధికారికంగా ధ్రువీకరించలేదు. ఈ ఘటనలో చాలా మంది తీవ్ర గాయాలపాలయ్యారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

## ఖరీదైన ఉంగరం ధరించి అందరినీ ఆకర్షించిన సెరెనా విలియమ్స్!



స్పోర్ట్స్ డెస్క్: టెన్నిస్ దిగ్గజం, 44 ఏళ్ల సెరెనా విలియమ్స్ దాదాపు నాలుగేళ్ల విరామం తర్వాత ప్రొఫెషనల్ సింగిల్స్ కోర్టులోకి ఘనంగా పునరాగమనం చేశారు. వైల్డ్ కార్డ్ ఎంట్రీతో వింబుల్డన్ ఛాంపియన్‌షిప్స్-2026 ద్వారా కోర్టులోకి ఎంట్రీ ఇచ్చారు. సెంటర్ కోర్టులో జరిగిన రౌండ్-1 ఉత్కంఠభరిత పోరులో ఈ అమెరికా స్టార్ ఓటమిపాలైనప్పటికీ.. తన ఆటతోనే కాకుండా స్టైలిష్ లుక్‌తో అందరి దృష్టినీ ఆకర్షించారు. 2 గంటల 22 నిమిషాల పాటు సాగిన ఈ మ్యాచ్‌లో సెరెనా ధరించిన ఖరీదైన రింగ్, వాచ్ అందరినీ ఆకర్షించింది. ప్రస్తుతం సోషల్ మీడియాలో ఆమె ధరించిన ఈ ఖరీదైన వస్తువులపైనే చర్చ నడుస్తోంది.ఈ మ్యాచ్‌లో సెరెనా చేతికి ఉన్న డైమండ్ రింగ్ అభిమానులను అమితంగా ఆకట్టుకుంది. తన భర్త, రెడ్డిట్ సహ వ్యవస్థాపకుడు అలెక్సిస్ ఒహానియన్ ఇచ్చిన ఈ నిశ్చితార్థపు ఉంగరం విలువ సుమారు 3 మిలియన్ డాలర్లు (సుమారు రూ. 25 కోట్లు) ఉంటుందని అంచనా. ఇందులో 17 క్యారెట్ల ఓవల్-కట్ వైట్ డైమండ్ కూడా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. దీంతో పాటు ఆమె ప్రత్యేకంగా చేయించుకున్న నెయిల్ మానిక్యూర్ (గ్లేజ్డ్ క్రోమ్ ట్రెండ్) ఫ్యాషన్ ప్రియులను ఫిదా చేసింది. మరోవైపు ఆమె మణికట్టుకు ఉన్న ఖరీదైన డైమండ్ వాచ్ కూడా ప్రత్యేకంగా నిలిచింది.స్విస్ వాచ్ మేకర్ ఆడెమర్స్ పిగ్యుట్ రూపొందించిన 'రాయల్ ఓక్ ఆఫ్‌షోర్ సెల్ఫ్ వైండింగ్ క్రోనోగ్రాఫ్' వాచ్‌ను ఈ అమెరికా స్టార్ ధరించారు. వైట్ గోల్డ్‌తో తయారై, పింక్ యాక్సెంట్స్, 32 బ్రిలియంట్ కట్ వజ్రాలతో మెరిసిపోతున్న ఈ వాచ్.. వింబుల్డన్ సాంప్రదాయ తెల్ల దుస్తులకు సరిగ్గా సరిపోయింది. సెంటర్ కోర్టులో డేవిడ్ బెక్హాం, రోమియో బెక్హాం (పాటెక్ ఫిలిప్) వంటి ప్రముఖులు లగ్జరీ వాచ్‌లతో కనిపించినప్పటికీ.. సెరెనా ధరించిన వాచ్ వాటన్నింటికంటే ప్రత్యేకంగా నిలిచి ఫ్యాషన్‌పై ఆమెకు ఉన్న మక్కువను చాటిచెప్పింది.

## వైభవ్ విషయంలో కేంద్ర మంత్రి వ్యాఖ్యలపై స్పందించిన శ్రేయస్




స్పోర్ట్స్ డెస్క్: వైభవ్ సూర్యవంశీకి టీమిండియా అరంగేట్రం చేసే అవకాశం ఇవ్వకపోవడంపై పెద్ద వివాదం కొనసాగుతోంది. ఆ సిరీస్‌లో వైభవ్ తప్పక అరంగేట్రం చేస్తాడని అందరూ అనుకున్నా, చివరికి అతడికి తుదిజట్టులో చోటు దక్కలేదు. దీంతో టీమిండియా మేనేజ్‌మెంట్, కెప్టెన్ శ్రేయస్ అయ్యర్, హెచ్‌కోచ్ గౌతమ్ గంభీర్‌పై విమర్శలు వెల్లువెత్తాయి. ఈ వివాదంలోకి కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్ ఎంట్రీ ఇచ్చి... వైభవ్‌ను ఐర్లాండ్ సిరీస్‌లో ఆడించకపోవడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. శ్రేయస్ అయ్యర్, గౌతమ్ గంభీర్‌ను టార్గెట్ చేస్తూ విమర్శలు గుప్పించారు.గిరిరాజ్ సింగ్ చేసిన వ్యాఖ్యలపై భారత జట్టు టీ20 కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ తాజాగా స్పందించాడు. ఇంగ్లండ్‌తో టీ20 సిరీస్‌కు ముందు మీడియాతో మాట్లాడుతూ.. తాను సోషల్ మీడియా లేదా న్యూస్ ఛానల్స్ నుంచి వచ్చే ఒత్తిడిని పట్టించుకోనని అన్నాడు. జట్టు అవసరాలు, ప్రదర్శన ఆధారంగానే నిర్ణయాలు తీసుకుంటామని పేర్కొన్నాడు. దీంతో వైభవ్ అరంగేట్రంపై వస్తున్న రాజకీయ ఒత్తిడిని, వ్యాఖ్యలను శ్రేయస్ అయ్యర్ నేరుగానే తిప్పికొట్టాడని క్రీడా నిపుణులు అంటున్నారు.మరోవైపు ఇవాళ ఇంగ్లండ్‌తో జరుగబోయే తొలి టీ20లోనూ వైభవ్ అరంగేట్రం చేయడని టాక్ వినిపిస్తోంది. భారత మేనేజ్‌మెంట్, కోచ్, కెప్టెన్ అందరూ ముక్తకంఠంతో ఓపెనర్లుగా అభిషేక్ శర్మ, సంజూ శాంసన్‌కు వత్తాసు పలుకుతున్నారని సమాచారం. దీన్ని బట్టి ఇవాళ్టి మ్యాచ్‌లోనూ వైభవ్ అరంగేట్రం లేనట్లేనని తెలుస్తోంది. దీంతో మరోసారి టీమిండియా అభిమానులు సైతం అసంతృప్తిగా ఉన్నారు.

## న్యూజిలాండ్ జట్టు ప్రకటన.. రీఎంట్రీ ఇచ్చిన ఆర్సీబీ స్టార్ ప్లేయర్!

స్పోర్ట్స్ డెస్క్: వెస్టిండీస్‌తో త్వరలో జరగబోయే ఐదు మ్యాచ్‌ల వన్డే సిరీస్ కోసం న్యూజిలాండ్ క్రికెట్ బోర్డు ఇవాళ (బుధవారం) తమ జట్టును ప్రకటించింది. ఇంగ్లండ్‌తో జరిగిన టెస్ట్ సిరీస్‌కు వ్యక్తిగత కారణాల వల్ల దూరమైన కివీస్ స్టార్ పేసర్, ఆర్సీబీ కీలక ప్లేయర్ జాకబ్ డఫీ(ఐపీఎల్ 2026) మళ్లీ జట్టులోకి వచ్చాడు.ప్రస్తుతం న్యూజిలాండ్ క్రికెట్ జట్టులో 'ప్లేయర్ ఆఫ్ ది ఇయర్'గా ఉంటూ, ప్రతిష్ఠాత్మక 'సర్ రిచర్డ్ హాడ్లీ మెడల్' విన్నర్ అయిన డఫీ రాకతో ఆ జట్టు బౌలింగ్ బలం పుంజుకుంది. టీ20 ప్రపంచకప్2026 ఫైనల్ తర్వాత డఫీ మళ్లీ బ్లాక్ క్యాప్స్ జెర్సీని ధరించబోతున్నాడు. అతనితో పాటు 26 ఏళ్ల మాట్ ఫిషర్ కూడా పేస్ విభాగానికి ఎంపికయ్యాడు. ఇంగ్లండ్‌పై 2-1తేడాతో టెస్ట్ సిరీస్ విజయంలో కీలక పాత్ర పోషించిన నాథన్ స్మిత్(16 వికెట్లు)తో పాటు బెన్ సియర్స్ ఈ వన్డే సిరీస్‌కూ ఎంపికయ్యారు.అయితే, పనిభారం కారణంతో సీనియర్ బౌలర్లు కైల్ జేమీసన్, మాట్ హెన్రీ, విల్ ఒరుర్కేలకు బోర్డు విశ్రాంతినిచ్చింది. అలాగే చీలమండ సర్జరీ కారణంగా బ్లెయిర్ టిక్నర్ జట్టుకు దూరం కాగా.. రెండోసారి తండ్రైన డెవాన్ కాన్వేకు కుటుంబంతో గడిపేందుకు విశ్రాంతి ఇచ్చారు. మరో స్టార్ ఆల్‌రౌండర్ రచిన్ రవీంద్ర 'మేజర్ లీగ్ క్రికెట్' (ఓఒఅ) ఆడటానికి బోర్డు అనుమతించింది. ఈ సిరీస్‌కు మిచెల్ శాంట్నర్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు.




**న్యూజిలాండ్ వన్డే జట్టు:**

మిచెల్ శాంట్నర్ (కెప్టెన్), మైఖేల్ బ్రేస్‌వెల్, మార్క్ చాప్‌మన్, క్రిస్టియన్ క్లార్క్, జేకబ్ డఫీ, మాట్ ఫిషర్, డీన్ ఫాక్స్‌క్రాఫ్ట్, మిచ్ హే, నిక్ కెల్లీ, టామ్ లాథమ్, జైడెన్ లెనాక్స్, డారిల్ మిచెల్, హెన్రీ నికోల్స్, బెన్ సియర్స్, నాథన్ స్మిత్, విల్ యంగ్.

# సినిమా

## మా ఇంటి బంగారం కోసం సమంతను ఒప్పించా: రాజ్




టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత ప్రధాన పాత్రలో నటించిన 'మా ఇంటి బంగారం' చిత్రం బాక్సాఫీస్ వద్ద విజయవంతంగా దూసుకుపోతోంది. ఫ్యామిలీ ఎమోషన్స్, యాక్షన్, థ్రిల్లింగ్ అంశాల మేళవింపుతో తెరకెక్కిన ఈ చిత్రం ప్రేక్షకులు, విమర్శకుల నుంచి అద్భుతమైన స్పందనను అందుకుంటోంది. విడుదలైన తొలి వారం రోజుల్లోనే భారీ వసూళ్లు సాధించిన ఈ సినిమా ప్రస్తుతం ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. ఈ విజయాన్ని సెలబ్రేట్ చేసేందుకు హైదరాబాద్‌లో నిర్వహించిన సక్సెస్ మీట్‌లో నిర్మాత, దర్శకుడు రాజ్ నిడిమోరు చేసిన వ్యాఖ్యలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సమంత వ్యక్తిగత జీవితం, కెరీర్, ఈ సినిమా ప్రయాణం గురించి ఆయన పంచుకున్న విషయాలు అందరినీ భావోద్వేగానికి గురిచేశాయి. వేము ఎన్నో హిందీ ప్రాజెక్టులు చేశాం. 'ది ఫ్యామిలీ మ్యాన్', 'స్త్రీ' వంటి ప్రాజెక్టులు దేశవ్యాప్తంగా బ్లాక్‌బస్టర్లుగా నిలిచాయి. కానీ 'మా ఇంటి బంగారం' ఇచ్చిన తృప్తి మాత్రం పూర్తిగా భిన్నం. ఈ సినిమా నాకు గుండెకు చాలా దగ్గరైంది. తెలుగు ప్రేక్షకులు చూపించిన ప్రేమ, ఆదరణ నాకు జీవితాంతం గుర్తుండిపోతుంది' అని రాజ్ చెప్పారు. సినిమా నిర్మాణ సమయంలో ఎదురైన సవాళ్లను గుర్తు చేసుకున్న రాజ్, ఒక ఆసక్తికర విషయాన్ని కూడా వెల్లడించారు.



ఈ సినిమా ప్రారంభమైన సమయంలో సమంత వ్యక్తిగత జీవితం, ఆరోగ్యంపై బయట ఎన్నో రకాల ప్రచారాలు జరిగాయి. ఆ సమయంలో ఆమె సినిమాలకు దూరంగా ఉండాలనే ఆలోచనలో ఉండేది. నిజానికి ఇక సినిమాలు చేయకూడదని కూడా అనుకుంది.

## దీవానా సినిమా సూపర్బ్ అన్న శ్రీవిష్ణు

### నేడు ఒకటి కొంటే రెండు టిక్కెట్ల ఆఫర్




టాలీవుడ్ బాక్సాఫీస్ వద్ద ఇటీవల విడుదలైన చిన్న చిత్రం 'దీవాన' పాజిటివ్ టాక్‌తో దూసుకుపోతోంది. ఈ సినిమా సక్సెస్ సాధించిన నేపథ్యంలో చిత్రబృందం తాజాగా 'థ్యాంక్యూ మీట్' నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన టాలీవుడ్ హీరో శ్రీవిష్ణు ప్రేక్షకులకు ఒక బంపర్ ఆఫర్ ప్రకటించి సర్‌ప్రైజ్ చేశారు. 'దీవాన' సినిమా తనకు విపరీతంగా నచ్చేసిందని పేర్కొన్న శ్రీవిష్ణు.. ఈ చిత్రాన్ని మరింత మంది ప్రేక్షకులకు చేరువ చేసేందుకు ఒక క్రేజీ అనౌన్స్‌మెంట్ చేశారు. శనివారం ఈ సినిమా ప్రదర్శితమవుతున్న ప్రతి థియేటర్‌లోనూ, మొదటి 25 టికెట్లకు గానూ ఒకటి కొంటే మరొకటి ఉచితం ఆఫర్‌ను వర్తింపజేస్తున్నట్లు ప్రకటించారు. ఈ వినూత్న ఆఫర్ వల్ల సినిమాకు మౌత్ పబ్లిసిటీ మరింత పెరిగి, థియేటర్లలో లాంగ్ రన్ లభిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శ్రీవిష్ణు సినిమాపై తనకున్న ఫీలింగ్స్‌ను పంచుకుంటూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'నాతో 'సింగిల్' చిత్రాన్ని నిర్మించిన లేడీ ప్రొడ్యూసర్ విద్య కొప్పినీడి కోరడంతో నిన్న ఈ సినిమా ఫస్ట్ హాఫ్ చూశాను. అయితే ఇంటర్వెల్‌లో వచ్చిన ట్విస్ట్‌కి నాకు ఒక్కసారిగా చిప్ ఎగిరిపోయింది. దాంతో మిగతా పనులన్నీ పక్కన పెట్టేసి మరీ సెకండ్ హాఫ్ కూడా పూర్తిగా చూశాను' అని శ్రీవిష్ణు నవ్వుతూ వెల్లడించారు. ఈ సందర్భంగా చిత్ర దర్శకుడి ప్రతిభను, నటీనటుల నటనను శ్రీవిష్ణు మనస్ఫూర్తిగా అభినందించారు. దర్శకుడికి ఎంత టాలెంట్ ఉందో, దానికి తగ్గట్టుగానే అద్భుతమైన టెక్నీషియన్స్, ఆర్టిస్ట్‌లు దొరకడం వల్లే సినిమా ఇంత బాగా వచ్చిందని కొనియాడారు.



## రాకాలో పవర్‌ఫుల్ రోల్‌లో రష్మిక

### నెగెటివ్ షేడ్‌లో ఉంటుందని ప్రచారం

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, స్టార్ డైరెక్టర్ అట్లీ కాంబినేషన్‌లో రూపుదిద్దుకుంటున్న భారీ పాన్ ఇండియా చిత్రం 'రాకా' గురించి ప్రస్తుతం సోషల్ మీడియాలో ఒక క్రేజీ అప్‌డేట్ తెగ హల్‌చల్ చేస్తోంది. 'పుష్ప', 'పుష్ప 2' చిత్రాలతో ప్రపంచవ్యాప్తంగా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాసిన అల్లు అర్జున్, రష్మిక మందన్న హిట్ కాంబో ఈ సినిమాతో మరోసారి రిపీట్ కాబోతున్నట్లు ఇండస్ట్రీ వర్గాల్లో బలమైన వార్తలు వినిపిస్తున్నాయి. అయితే ఈసారి వీరిద్దరి కాంబినేషన్ మరింత విభిన్నంగా ఉండబోతోందని సమాచారం. ఇప్పటివరకు బన్నీతో కేవలం రొమాన్స్ చేసిన రష్మిక, ఈ సినిమాలో సరికొత్తగా నెగెటివ్ షేడ్స్ ఉన్న పాత్రలో కనిపించబోతుందని ప్రచారం సాగుతోంది. కథను పూర్తిగా మలుపు తిప్పే ఒక కీలకమైన పాత్ర కోసం దర్శకుడు అట్లీ ఆమెను ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. ఇప్పటికే ముంబైలో జరుగుతున్న భారీ యాక్షన్ షెడ్యూల్‌లో రష్మిక కూడా జాయిన్ అయినట్లు బాలీవుడ్ వర్గాల సమాచారం. 'పుష్ప' సిరీస్ బ్లాక్‌బస్టర్ హిట్ అవ్వడంతో అల్లు అర్జున్‌కి రష్మిక ఒక 'లక్కీ చార్మ్' అని, అందుకే ఆమెను ఈ ప్రాజెక్ట్‌లోకి తీసుకున్నారని ఫ్యాన్స్ భావిస్తున్నారు. కాగా, ఈ చిత్రంలో బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పదుకొణె ప్రధాన నాయికగా నటిస్తుండగా, రష్మికతో పాటు మృణాల్ ఠాకూర్, జాన్వీ కపూర్ కూడా కీలక పాత్రలు పోషిస్తున్నట్లు తెలుస్తోంది. మరోవైపు బాలీవుడ్ కింగ్ ఖాన్ షారుక్ ఖాన్ కూడా ఈ సినిమాలో ఒక పవర్‌ఫుల్ క్యామియో రోల్‌లో మెరవనున్నారనే ప్రచారం జోరుగా సాగుతోంది. ఈ క్రేజీ తారాగణంతో అంచనాలను పెంచేస్తున్న ఈ ప్రాజెక్ట్‌పై చిత్ర యూనిట్ నుండి త్వరలోనే అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉంది.



## రణబాలి షూటింగ్‌లో విజయ్ గొంతెమ్మ కోర్కెలు

### సోషల్ మీడియా అసత్య ప్రచారాలను తిప్పికొట్టిన నిర్మాత



టాలీవుడ్ స్టార్ హీరో విజయ్ దేవరకొండ ప్రస్తుతం వరుస క్రేజీ ప్రాజెక్ట్‌లతో బిజీగా ఉన్నారు. ముఖ్యంగా ఆయన నటిస్తున్న పీరియడ్ యాక్షన్ డ్రామా 'రణబాలి'పై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే ఇటీవల ఈ సినిమా షూటింగ్‌కు సంబంధించి సోషల్ మీడియాలో పలు వార్తలు వైరల్‌గా మారాయి. 'రణబాలి' చిత్రీకరణ సమయంలో విజయ్ దేవరకొండ ఐదు కారవాన్లు ఏర్పాటు చేయాలని కోరారని, తన వెంట పెద్ద సంఖ్యలో అసిస్టెంట్లు ఉండాలని డిమాండ్ చేశారనే ప్రచారం సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టింది. ఈ వార్తలు అభిమానుల్లో చర్చకు దారితీశాయి. ఈ ప్రచారంపై ఇప్పటికే విజయ్ దేవరకొండ బృందం స్పందించింది. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వార్తలు పూర్తిగా నిరాధారమైనవని స్పష్టం చేసింది. హీరోపై కావాలనే తప్పుడు ప్రచారం జరుగుతోందని పేర్కొంది. అసత్య కథనాలను ఉద్దేశపూర్వకంగా ప్రచారం చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు వెనుకాడబోమని విజయ్ టీమ్ హెచ్చరించింది. తాజాగా ఈ వివాదంపై చిత్ర నిర్మాత రవి కూడా స్పందించారు. షూటింగ్ సమయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తలేదని, విజయ్ దేవరకొండ నుంచి అసాధారణమైన డిమాండ్లు ఏవీ రాలేదని ఆయన స్పష్టం చేశారు. విజయ్ ఎప్పుడూ పనిపట్ల నిబద్ధతతో వ్యవహరిస్తారని, సమయపాలనకు ప్రాధాన్యం ఇస్తారని నిర్మాత తెలిపారు. ఆయనపై వస్తున్న ఆరోపణల్లో ఎలాంటి నిజం లేదని తేల్చిచెప్పారు. ఇక 'రణబాలి' సినిమా విషయానికి వస్తే, ఈ చిత్రంలో విజయ్ దేవరకొండ సరసన రష్మిక మందన్న హీరోయిన్‌గా నటిస్తున్నారు. దర్శకుడు రాహుల్ సంకృత్యాన్ ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌ను తెరకెక్కిస్తున్నారు. పీరియడ్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ సినిమాకు ఇప్పటికే మంచి బజ్ ఏర్పడింది. సినీ వర్గాల సమాచారం ప్రకారం 'రణబాలి' చిత్రీకరణ దాదాపు 90 శాతం పూర్తయింది. మిగిలిన భాగాన్ని వేగంగా పూర్తి చేసి సినిమాను సెప్టెంబర్ 11న ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు.

## మైత్రీ మూవీ మేకర్స్‌లో నవీన్ పోలిశెట్టి



టాలీవుడ్ యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో నవీన్ పోలిశెట్టి తన తదుపరి క్రేజీ ప్రాజెక్ట్‌ను పట్టాలెక్కించేందుకు సర్వం సిద్ధం చేసుకున్నాడు. 'అనగనగా ఒక రాజు' చిత్రంతో బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకోవడమే కాకుండా, వంద కోట్ల క్లబ్‌లో చేరి తన మార్కెట్ స్టామినాను నిరూపించుకున్న నవీన్.. తన కొత్త సినిమాను లైన్‌లోపెట్టాడు. అగ్ర నిర్మాణ సంస్థ అయిన మైత్రీ మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించబోతుంది. నవీన్ పోలిశెట్టి మార్కెట్ పరిధిని దృష్టిలో ఉంచుకుని ఈ కలయికపై మైత్రీ సంస్థ చాలా నమ్మకంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ సినిమాకు సంబంధించిన అధికారిక ప్రకటన రాకముందే నవీన్ పోలిశెట్టి సోషల్ మీడియా వేదికగా చేసిన ఒక వినూత్న ప్రమోషన్ ప్రస్తుతం నెట్టింట సంచలనంగా మారింది. సినీ ఇండస్ట్రీలోని నలుగురు టాప్ కమర్షియల్ డైరెక్టర్స్ ప్రశాంత్ నీల్, సుకుమార్, లోకేష్ కనగరాజ్, మరియు రిషబ్ శెట్టిలతో కలిసి దిగిన ఒక అదిరిపోయే ఫన్నీ రీల్‌ను ఆయన షేర్ చేశాడు. ఈ దర్శకుల సినిమాల బాక్సాఫీస్ వసూళ్లను ఉద్దేశిస్తూ.. దీనిని తన కెరీర్‌లోనే అత్యంత ఖరీదైన 'రూ. 5000 కోట్ల ఫ్రేమ్' అని నవీన్ చమత్కరించాడు. ఈ వైరల్ వీడియో ద్వారా మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌లో తన తదుపరి చిత్రం రాబోతోందని నవీన్ క్లారిటీ ఇచ్చాడు. దీనికి స్పందనగా మైత్రీ మూవీ మేకర్స్ కూడా నవీన్‌ను తమ ప్రొడక్షన్ ఫ్యామిలీలోకి ఆహ్వానిస్తూ.. ఒక ఫుల్-ఆన్ ఎంటర్‌టైనర్ లోడింగ్ అవుతోందని వెల్లడించింది. అయితే ఈ సరికొత్త ప్రాజెక్ట్‌ను పూర్తి స్థాయి క్లీన్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కించ నున్నారు. 'సైరన్' సినిమాతో గుర్తింపు తెచ్చుకున్న తమిళ దర్శకుడు ఆంటోనీ భాగ్యరాజ్ ఈ చిత్రానికి దర్శకత్వం వహించనున్నట్లు సినీ వర్గాల్లో గట్టి ప్రచారం సాగుతోంది. ప్రస్తుతం స్క్రిప్టింగ్, ప్రీ-ప్రొడక్షన్ పనులను వేగవంతం చేసిన చిత్ర బృందం, త్వరలోనే షూటింగ్‌ను ప్రారంభించి, వచ్చే ఏడాది ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి ప్లాన్ చేస్తోంది. నవీన్ పోలిశెట్టి అద్భుతమైన కామిక్ టైమింగ్, ఆంటోనీ భాగ్యరాజ్ టేకింగ్, మరియు మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాణ విలువల కలయికలో రాబోతున్న ఈ చిత్రంపై ఇండస్ట్రీలో భారీ అంచనాలు నెలకొన్నాయి.

Printed by Published by **KALIDINDI RAJA JAGADESHWARA SANTOSH** on behalf of **KALIDINDI RAJA JAGADESHWARA SANTOSH**, Printed at and Published at 1-7-750/1-3, F 103 and 102, ST. PIOUS SCHOOL ROAD, Sruthi Sadan Apts, Ramnagar, Hyderabad-500020, Telangana. Editor **RAGHURAMA RAJU KALIDINDI.** PRGI NUMBER TGTEL/25/A3603, CELL : 9849379430, MAIL ID: kingdailynewspaper@gmail.com